సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 15, ఏప్రిల్ 2025 8 పేజీలు



# మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రతిన బూనుదాం
- బడుగుల ఆశాజ్యోతి.. మానవ హక్కుల దిక్సూచి అంబెద్కర్
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ 134వ జయంతి
- జయంతి వేడుకల్లో పాల్గొని ఘన నివాళులర్పించిన కొత్తగూడెం ఎమ్మెల్యే



4లో

# రోజుకు రూ.44 లక్షలు
# ప్రభుత్వ ఆదాయానికి గండి



- బియ్యం వ్యాపారుల చేతివాటం
- చేష్టలుడగి చూస్తున్న ప్రభుత్వ అధికారులు
- ప్రతిరోజు పట్టణంలో 2వేల క్వింటాళ్ల బియ్యం అమ్మకాలు
- క్వింటా ధర పై 5%శాతం టాక్స్ చెల్లించాల్సి ఉంది

కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్) - ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బియ్యం వ్యాపారులు ప్రతిరోజు ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్స్‌లు చెల్లించకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోందిన్న సర్వత్తర అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా తూనికలు కొలతల శాఖ అధికారులు బియ్యం వ్యాపారులపై పర్యవేక్షణ లేకపోవడం ఎందుకని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా కేంద్ర ప్రభుత్వ సివిల్ సప్లై అధికారులు విధించిన నిబంధనల ప్రకారం వ్యాపారులు టాక్సులు చెల్లించాల్సి ఉంది.

2వ పేజీలో...

# ఇల్లందులో ఘరానా దొంగ అరెస్ట్



- 24 గంటల్లో దొంగను పట్టుకున్న ఇల్లందు పోలీసులు
- 20 తులాల బంగారం, 20 తులాల వెండి, నగదు స్వాధీనం
- విలేకరుల సమావేశంలో ఇల్లందు డిఎస్పి, సీఐ

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - ఈ నెల 12వ తేదీ అర్ధ రాత్రి స్థానిక కొత్త బస్టాండ్ ఏరియా సివిల్ లైన్ లో నివాసం ఉంటున్న లక్ష్మీనారాయణ అనే వ్యక్తి ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడ్డ ఒక ఘరానా దొంగను 24 గంటల్లోనే ఇల్లందు పోలీసులు అరెస్టు చేసి దొంగలించిన 20 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి,కొంత నగదును అతని వద్ద నుండి రికవరీ చేశారు. ఇక వివరాల్లోకి వెళితే ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ కథనం ప్రకారం, స్థానిక సివిల్ లైన్లో నివాసముండే లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు కూలర్ వేసుకొని ఇంట్లో పడుకున్నారు.

2వ పేజీలో...



# సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్
- ఈర్లపూడిలో డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలతో నివాళులర్పించిన మంత్రి

2లో

ఖమ్మం, ఏప్రిల్ -14 : అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మంత్రి, రఘునాధపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# రైతుల సొమ్ము పాలకుల పాలు





- నాసరిక నిర్మాణం అంటూ పలుపత్రికలలో ప్రచురణ
- మామ్ముళ్ళకే మద్దతు పలికిన అధికారులు
- గాలిదుమరానికి కుప్పకూలిన 90లక్షల నిర్మాణం
- గుత్తేదారుపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న రైతున్నలు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :- రైతుల సొమ్ము పాలకుల పాలు అన్న చందంగా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మిస్తున్న రైస్ మిల్లు చిన్నపాటి గాలి దుమారానికే కుప్పకూలింది.రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘం ద్వారా సుమారు రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నాబార్డు నిధులతో రైతుల సౌకర్యార్థం నిర్మిస్తున్న రైస్ మిల్లు ఆదివారం వచ్చిన గాలి వానకి కుప్పకూలిందని తెలిపారు. రైస్ మిల్లు నిర్మాణ ప్రాంగణంలో సుమారు 21 లక్షలతో నిర్మించిన రేకుల షెడ్డు గాలి దుమారానికి పదిలంగా ఉన్న కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న

2లో

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె



4లో

- రూ 3 కోట్ల 94 లక్షలతో శంకుస్థాపనలు
- బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

# రోజుకు రూ.44 లక్షలు ప్రభుత్వ ఆదాయానికి గండి

మొదటి పేజీ తరువాయి

వ్యాపారులు ప్రభుత్వానికి టాక్స్ల రూపంలో చెల్లించాల్సిన పన్నులు ఎగవేసేందుకు అనేక మార్గాలు వెతుకుతూనే ఉంటారు. ఈ విషయం తెలిసినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు మౌనంగా ఉండటం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ సివిల్ సప్లై శాఖ విధించిన విధివిధానాలను తూనికల కొలతల శాఖ అధికారులు, సివిల్ సప్లై శాఖ అధికారులు మర్చిపోయారా, లేక వారు ఇచ్చే ఆమ్యామ్యాలకు అలవాటు పడిపోయి ఉంటారాన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే వినియోగదారులు కొనుగోలు శక్తిని దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు, రైస్ మిల్లర్లు సైతం గతంలో మాదిరిగా 50 కేజీలు టిక్కి బదులు 25 కేజీల టిక్కీలను రూపొందించడం ప్రారంభించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న నియమ నిబంధనలను సడలింప చేయడం జరిగింది. దీని ప్రకారం 25 కేజీల టిక్కీకి బదులుగా 26 కిలో ల టిక్కీలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇచ్చింది. దీని ప్రకారం వ్యాపారస్తులు టీ క్వియులకు రేటు నిర్ణయించింది. అయితే 26 కేజీల టిక్కీకి ఎలాంటి పన్నులు వర్తించమని ఉత్తర్వులు జారీ చేసింది. దీని దృష్టిలో ఉంచుకొని కొంతమంది రైస్ మిల్లు యజమానులు 25 కేజీల టిక్కీలను రూపొందించడం ప్రారంభించింది. ఇదే విధానాన్ని బియ్యం వ్యాపారులు కూడా వాళ్ళని ప్రోత్సహిస్తూ అమ్మకాలను కొనసాగించుకుంటున్నారు. అయినా తూని కొలతలు శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం వల్లనే వ్యాపారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పనులు ఎగవేస్తూ వస్తున్నారు. దీని కారణంగా ప్రతిరోజు విక్రయిస్తున్న 22,000 క్వింటాళ్ల బియ్యానికి సంబంధించి ఐదు శాతం చొప్పున పన్నులను ప్రభుత్వానికి ఎగవేస్తున్నారన్న ఆరోపణ సర్వత్రా వినిపిస్తున్నాయి.

# ఇల్లందులో ఘరానా దొంగ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

అంతకు ముందు రోజే ఆ ప్రాంతంలో తొచ్చాడిన దొంగ తన పని పూర్తి చేసుకోవడం కోసం లక్ష్మీనారాయణ ఇంటిని ఎంచుకున్నాడు. అనుకున్న విధంగానే 12వ తేదీ అర్ధరాత్రి కూలర్ వేసుకుని నిద్రపోతున్న విషయాన్ని తెలుసుకొని ఇంటి పైకప్పు నుండి లోనికి ప్రవేశించాడు, ఏ మాత్రం శబ్దం బయటకు రాకుండా అతి చాక చక్యంగా బీరువా పగలగొట్టి అందులో ఉన్న బంగారం వెండి ఆభరణాలతో పాటు కొంత నగదును దొంగలించాడు. తెల్లవారుజామున దొంగతనాన్ని పసిగట్టిన కుటుంబ సభ్యులు ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.వెంటనే అప్రమత్తమైన పోలీసులు క్లూస్ టీం సహకారంతో మరిన్నివివరాలు సేకరించారు. ఇల్లందు చుట్టుపక్కల్లో అనుమానం ఉన్న ప్రతి వ్యక్తిని సోదా చేస్తున్న సమయంలో 14వ తేదీ తెల్లవారుజామున స్థానిక బుగ్గ వాగు దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి కనిపించడంతో పట్టుకోవడానికి ప్రయత్నించగా పారిపోయాడు. అనంతరం అతన్ని వెంబడించి విచారించగా అతని వద్ద ఉన్న బ్యాగులో బంగారు ఆభరణాలు కనిపించాయి. వెంటనే ఆ వ్యక్తి ఎవరని విచారించగా అతని పేరు కోరి రాహుల్, 23 సంవత్సరాల వయస్సు, పిస్తా హౌస్ హోటల్ వర్కర్ గా హైదరాబాద్ ఉప్పుగూడ అని చెప్పినట్లు డిఎస్పి తెలిపారు. అనంతరం అతని వద్ద దొరికిన ఆభరణాలు 12వ తేదీ రాత్రి దొంగలించిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తి అని తేలిందని వివరించారు. నిందితులైన కోరి రాహుల్ గతంలో అనేక దొంగతనాలకు పాల్పడ్డారని, 20 20 ఒక సంవత్సరంలో మీర్ పేట్, 20 22వ సంవత్సరంలో ఇల్లెందులో, 20 24 వ సంవత్సరంలో ఛత్రినాక ఎల్బీనగర్, 2025 వ సంవత్సరంలో కొత్తగూడెం టు టౌన్, ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు డిఎస్పి వివరించారు. అంతేకాకుండా నిందితునికి ఇల్లందు, కొత్తగూడెం,భద్రాచలం ప్రాంతాల్లో చుట్టాలు కూడా ఉన్నారని, మొత్తం ఆరు కేసుల్లో నిందితుడని,విచారణ అనంతరం బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని ఇల్లందుకోర్టుకు రిమాండ్ చేసినట్లు వారు తెలిపారు.

**పట్టుకున్న పోలీసులకు డి.ఎస్.పి చంద్రభాను చేతుల మీదుగా నగదు బహుమతి**

దొంగతనం జరిగిన 24 గంటల్లోనే అతి చాకచొక్యంగా ఇల్లందు పోలీసులు నిందితున్ని పట్టుకొని దొంగలించిన ఆభరణాలను రికవరీ చేసినందుకు అభినందిస్తూ ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ నగదు బహుమతులను అందజేశారు. ఎంతో సాహసోపేతంగా నిందితున్ని వెంబడించి బంగారు ఆభరణాలను రికవరీ చేసి పోలీసు శాఖకు మంచి పేరు తెచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ పఠాన్ నాగుల్ మీరా, కానిస్టేబుల్ లు నాగరాజు, బాలు, నాగేశ్వరరావు,హోంగార్డ్ బాబు లనకు డి.ఎస్.పి నగదు బహుమతులను అందజేశారు. భవిష్యత్తులో కూడా ఇల్లందు పోలీసులు తమ విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని డి.ఎస్.పి కోరారు.

# రైతుల సొమ్ము పాలకుల పాలు

మొదటి పేజీ తరువాయి



రైస్ మిల్లు మాత్రం కుప్పకూలటం వెనక నాసరికం నిర్మాణమే కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా రైస్ మిల్ నిర్మాణం పై నాసరికం నిర్మాణం అంటూ అధికారులకు ఫిర్యాదు చేసిన,పలు పత్రికలలో వార్తలు ప్రచురించిన మామూళ్లకే మద్దతు పలికిన అధికారులకు మాత్రం నిర్మాణ దశలో కన్నెత్తయిన చూడలేదని రైతుల ఆరోపిస్తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం వచ్చిన గాలి దుమారానికి గ్రామంలో ఒక్క రేకుల షెడ్డు,ఐదు కరెంటు స్తంభాలు మాత్రమే ధ్వంసమైనాయని,సుమారు 90 లక్షలు హెచ్చించి నిర్మిస్తున్న రైస్ మిల్లు మాత్రం ఆదిలోనే హంసపాదు అన్నట్టు కుప్పకూలిందని రైతులు అంటున్నారు.అంగడి అమ్మి గొంగళి కొన్నట్టు కుర్నవల్లి సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతుల పరిస్థితి ఉందని వారు అంటున్నారు.అంచు దాబే గాని పంచ దాబు కాదు అన్నట్టు ఎన్నో అవినీతి ఆరోపణల మధ్య గుత్తేదారు ఏకచిత్రాధిపత్యంగా నిర్మాణం చేపట్టటం పలు ఆరోపణలకు,అనుమానాలకు తావిస్తుందని రైతులు అంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి శిథిలావస్థకు చేరిన నివాస గృహాలు సైతం గాలి దుమారానికి ధ్వంసం అవని కుర్నవల్లి గ్రామంలో రైతుల కష్టం సుమారు 90 లక్షలకు పైగా హెచ్చించి నిర్మాణంలో ఉన్న రైస్ మిల్లు కుప్పకూలటం పై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్

మొదటి పేజీ తరువాయి




ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆ మహనుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు. 1947లో భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, వారి ఆర్థిక స్థితిని పెంచడం. భారతదేశం నుంచి కుల వ్యవస్థను నిర్మూలించడానికి "విద్య - ఉద్యమించు - సంఘటితం" అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారని తెలిపారు. అందరు మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంత రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అని అన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు. దేశంలోని అన్ని మతాలు తెగలు దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాల అందరికీ సమన్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలని లక్ష్యంగా రాజ్యాంగాన్ని రూపొందించాలని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడమే కాకుండా భారత జాతీయ గౌరవాన్ని ఆకాశమంత ఎత్తుకు నిలిపిన ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల అత్యంత ఎత్తైన విగ్రహాన్ని రాష్ట్రంలో నిలిపారని ఈ ఘనత దేశంలోని ముఖ్యమంత్రులలో కేవలం మన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివెరి సత్యనారాయణ,11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను, ఎర్రబెల్లి కృష్ణయ్య, టీబీజీకేఎస్ సహాయ కార్యదర్శి రంగనాథ్, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు,ఇల్లందు మండలం అధ్యక్షుడు శీలం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక,ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ లు సత్తాల హరి కృష్ణ, హరి ప్రసాద్, యువజన నాయకులు మరియు సోషల్ మీడియా విభాగం ఎంటెక్ మహేందర్, నారపాక వసంతరావు, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి,ఆదూరి రవి, కడ కంచి వీరస్వామి ,గడ్డి శ్రీను,మూలగుండ్ల ఉపేందర్ రావు, సుందరగిరి శీను, ఇల్లందు మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోషం, ఇల్లందు మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ భూక్య సురేష్,మాజీ ఉప సర్పంచ్ తాండ్ర నాగరాజు,ఇల్లందు మండల నాయకులు జాన్ బాబు, బోలా నెమలి నిఖిల్, మునిగంటి శివ, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, బజారు సత్యనారాయణ, ఎస్.కె ఇమ్రాన్, కొక్కు వెంకట్, పరికపెల్లి రవి, కొండు రవికాంత్, బొప్పి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంటరాని, అణగారిన ప్రజలకు ఆశా కిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**బనాతి మోజేష్.**



**ఇల్లందు టౌన్ సూర్య(మేజర్ న్యూస్ )–** అంటరాని వారికి అణగారిన ప్రజలకు ఆశా కిరణంగా తన జీవితాన్ని అంకితం చేసిన భారతదేశం గర్వించదగ్గ గొప్ప ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి బనాతి మోజేష్ అన్నారు. ఇల్లందు పట్టణ పరిధిలోని కూరగాయల మార్కెట్ కూలీల అడ్డ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బనాతి మోజేష్ హాజరై మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంటరాని ఒక మహర్ కుటుంబంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించారని తెలిపారు. ఆనాటి కాలంలో అగ్రవర్ణాల వారు చాందస బ్రాహ్మణవాదులు, జమీందారులు భూస్వాములు అంటరాని వారిని ఊరికి దూరంగా ఉంచేవారని అంటరాని వారి కుటుంబాల పిల్లలను చదువుకోడానికి వీలు లేకుండా ఇబ్బందులకు గురి చేసేవారని తెలిపారు. జమీందారుల భూస్వాముల కుట్రలకు కుతంత్రాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన కుటుంబం నా న చిత్రహింసలకు అవమానాలకు గురయ్యేదని అన్నారు. అంటరాని వారి కుటుంబంలో పుట్టిన బిఆర్ అంబేద్కర్ ను చదవనీయకుండా పాఠశాలకు పోకుండా అడ్డగించే వారన్నారు. వారి ఆగడాలను సహనంతో ఓపికతో అడ్డుకునేవాడని, ఎదిరించేవాడని తెలిపారు. అంబేద్కర్ తెలివితేటలకు మెచ్చుకొని బరోడా రాజు విదేశాల్లో చదువుకోడానికి అంబేద్కర్‌కు ఆర్థిక సాయం చేసి మంచి ఉద్యోగం ఇచ్చాడని అని తెలిపారు. ఎన్నో అవమానాలకు, గురి అయినప్పటికీ చదువుకునే హక్కు అందరికీ ఉందని వాదించేవాడని, స్త్రీలకు చదువు అవసరమని పోరాడే వాడిని తెలిపారు. బ్రాహ్మణ చాందసవాదుల అగ్రకులాల జమీందారుల, బ్రిటీష్ పోలీసులు పెట్టె ఇబ్బందులను ఎదిరించి పోరాడి, దేశం ముఖ్య నేతల కంటే ముందు వరుసలో ఉండి స్వతంత్ర పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి న్యాయశాఖ మంత్రిగా సేవలందించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన జీవితం గురించి ఆయన చేసిన దేశ సేవ గురించి తెలుసుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భారత్ బిసీ పోరాట రాష్ట్ర కార్యదర్శి ఎలిమిశెట్టి వీరన్న, దేవ్ల, చారి కంబాల శ్రీనివాసరావు, దాస్యం సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో ముందుకు సాగాలని, యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ ఆదర్శంగా ఉండాలన్నారు. ఎవరికైనా చదువుతోనే గుర్తింపు వస్తుందని పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంబేద్కర్ యువజన సంఘం ఎస్సై కు శాలువా కప్పి షీల్డ్ అందజేసి సత్కరించారు. మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, ఎర్రగుంట పిహెచ్‌సిలో వైద్యాధికారి ప్రియంక, సిబ్బంది, పలు గ్రామాల్లో గ్రామ పెద్దలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అకాల గాలి దుమారానికి ధ్వంసమైన రేకుల ఇల్లు

**పగిలిన రేకులు విరిగిన స్థంబాలు**

**ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు విన్నపం**





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–**అకాల గాలి దుమారాలు రైతులనే కాక నిరుపేద ఇళ్ళను సైతం కాకవీకాలం చేస్తున్నాయి. ఆదివారం రాత్రి వచ్చిన అకాల గాలి దుమారం వర్షానికి రేకుల ఇల్లు పూర్తిగా దెబ్బతింది.. వివరాల్లోకి వెళ్తే చంద్రుగొండ మండల కేంద్రంలోని బెండలపాడు రోడ్డు లోని బూరుగు వెంకటేశ్వరరావు, నాగరానికి చెందిన రేకుల ఇల్లు ఆదివారం రాత్రి ఒక్కసారిగా వచ్చిన గాలి దుమారం వర్షానికి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. ఇంటిపై ఉన్న రేకులు పూర్తిగా పగిలిపోగా వాటికి సపోర్టుగా నిలబెట్టిన సిమెంట్ పోల్స్ విరిగిపోయాయి. దీంతో బాధితులకి సుమారు రూ 50వేలు ఆస్తి నష్టం వాటిల్లింది. దీంతోపాటు ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా పాడయ్యాయి. అసలే పూటగడవని పరిస్థితిలో ఉన్న మాకు ఈ గాలి దుమారం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు. ప్రభుత్వమే తమను ఆదుకొని సహాయం చేయాలన్నారు. అలాగే ఇల్లు పూర్తిగా పాడవడంతో మా పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. తమకు రాష్ట్ర ప్రభుత్ అందించే ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

# ఎటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–**మండల కేంద్రం అశ్వారావుపేటలో భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వద్ద, అంబేద్కర్ నగర్, పేటమాలపల్లి వద్ద గల అంబేద్కర్ విగ్రహాంల వద్ద పూలమాలవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు ఈ కార్యక్రమాలలో పలువురు వక్తలు మాట్లాడుతూ నేడు మనము అనుభవించే ఫలాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోనివని మనం ఈరోజు స్వేచ్ఛగా మాట్లాడగలుగు తున్నామంటే ఆయన కల్పించిన వాక్ స్వాతంత్రమేనని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహం వద్ద 134 వ జయంతి వేడుకలను జరుపు కోవటం చాలా సంతోష కరమని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలు ప్రాథమిక హక్కులు వినియోగించుకొని పేదవారు సమాజంలో గౌరవ ప్రధంగా బ్రతకగలుగుతున్నారుని, అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని అన్నారు అంటరానితనం, కుల, నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని భారత దేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా ఆయన పని చేశారని ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయనేత, సంఘసంస్కర్త, అయిన అంబేద్కర్ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పలు రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలు





**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు వ్యవహారాల ఇంచార్జ్ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొని కొత్తగూడెం అంబేద్కర్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఈ దేశాన్ని పరిపాలిస్తుందని దానికి భారతదేశ మొదటి మహిళ ద్రౌపతి ముర్మని రాష్ట్రపతిని చేయడమే నిదర్శనమన్నారు. ఈ దేశంలో ఒకే రాజ్యాంగం అమలుపరిచే విధంగా 370 జీవో రద్దు, ముస్లిం మహిళలకు సమానత్వం కల్పించే త్రిబుల్ తలాఖ్, మహిళా బిల్లు అమలు చేయడం అనే అంశాలను ఆనాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన వేనని అన్నారు. ఈ సందర్భంగా సామాజిక వర్గానికి చెందిన మాజీ వార్డ్ కౌన్సిలర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ సి విజిలెన్స్ కమిటీ మెంబెర్ ఏమునూరి లక్ష్మీ బాయ్, భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ నాయకుడు చింతల సూర్యనారాయణ , మాజీ డిప్యూటీ కలెక్టర్(తెలంగాణ) ఈరెల్లి నాగేశ్వరరావు ముగ్గురు దళిత వ్యక్తులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీను, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, కొత్తగూడెం కన్వీనర్ టి, నరేంద్రబాబు, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, మండల అధ్యక్షులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.**






**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** రాజ్యాంగం ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన మహానుభావుడు అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కొని యాడారు. ఇల్లందు జే కే కాలనీ, అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన 134వ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని సామాజిక అభివృద్ధికి పాటుపడాలని. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా మారిందన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబా సాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజాపాలనకు దిక్సూచి అని గుర్తు చేశారు. మహనీయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్సి, బిసి, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్నామన్నారు. డాక్టర్ అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబా సాహెబ్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సింగరేణి జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ డివి, ఇల్లందు మండల వైస్ ఎంపీపీ మండల రాము, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కార్యదర్శి జాఫర్, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి బ్రాంచి సెక్రటరీ బండారి నాగేశ్వరరావు, ఇల్లందు ఐఎన్టీయూసీ గుర్తింపు యూనియన్ ఇల్లెందు ఏరియా అధ్యక్షులు జే. వెంకటేశ్వర్లు, ఇల్లందు పట్టణ సీనియర్ నాయకులు పట్టణ మాజీ కౌన్సిలర్ నందకిషోర్, సీనియర్ నాయకులు గుడివాడ వీరభద్రం, నెహ్రూ ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డుల ముఖ్య నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె హసీనా



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**–ఇల్లందు పోలీస్ మహిళ సబ్ ఇన్స్పెక్టర్ గా షేక్ హసీనా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2020 వ బ్యాచికి చెందిన హసీనా తొలి పోస్టింగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. అనంతరం ఇల్లందుకు బదిలీ కాగా ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన పటాన్ నాగోల్ మీర కొమరారం పీఎస్ కు బదిలీ అయ్యారు.

# ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

### -పోస్టర్‌లు ఆవిష్కరించిన సిఐ కరుణాకర్



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)**–విధి నిర్వహణలో చనిపోయిన అగ్నిమాపక సిబ్బంది స్మారకార్ధం జరుపుకునే అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ఫైర్ స్టేషన్ వద్ద జెండా ఆవిష్కరించి అనంతరం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. విధి నిర్వహణలో అశువులు బాసిన వారి ఆత్మకు శాంతి కలగాలని, పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. అగ్నిమాపక అధికాఇనిర మాట్లాడుతూ వేసవి ప్రారంభమై పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటుతున్నాయని, పొడి వాతావరణంతో ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుందన్నారు. కావున ప్రజలు అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు జరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏటా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు 14 నుంచి 20 వరకు నిర్వహించి ప్రజలకు అగ్ని ప్రమాదాల నుంచి ఎలా బయట పడాలి,ఎలా రక్షించుకోవాలనే విషయాలను ప్రాక్టికల్గా డ్రిల్ చేసి వివరించనున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌లను స్థానిక సిఐ కరుణాకర్ చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు ఎస్కె సైదులు, ఎఫ్ఆర్ఓ మురళి, ఎక్సైజ్ సిఐ రాజేశ్వరావు, సిబ్బంది వెంకటరెడ్డి, రాజా, చెన్నారావు, వెంకటేష్, నరేష్, కృష్ణబాబు, నరేష్, ఎఫ్‌బిఓలు సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు



**ఇల్లందు టౌన్ (సూర్య మేజర్ న్యూస్)** – ఇల్లందు ఎంఆర్పిఎస్ దళితరత్న మేకల శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ కొత్త బస్టాండ్ సెంటర్ లో సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా, ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సి వర్గీకరణ ఉద్యమ నాయకులు దళితరత్న మేకల శ్యామ్ మాదిగ మాట్లాడుతూ ఈరోజు న దళితులు అనగారిన ప్రజలు స్వేచ్ఛ వాయులు పీల్చుకుంటున్నారంటే అంబేద్కర్ చేసిన కృషియని ఆయన అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగ హక్కులు వలననే ఈరోజున రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఆయన బాల్య,యవ్వన చరిత్ర నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బోశాల దుర్గారావు, యూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు పెరక సురేష, ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి గుండెపాక కిరణ్, ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా కమిటీ అధ్యక్షులు తాళ్ల శివ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు ముత్తయ్య, ఎమ్మార్పీఎస్ యూత్ కమిటీ మండల అధ్యక్షులు అంబోజి శశాంక్ బాబు, ఎంఆర్పిఎస్ మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు పెరిక కవిత, తదితరులు పాల్గొన్నారు,

# హరిజన వాడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ మండలం దంతెలబోర హరిజన వాడలో గ్రామ పెద్దలు, విద్యార్థులు,చిన్న పిల్లలు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు.కేక్ కట్ చేసి,స్వీట్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో దళిత మహిళలు, పిల్లలు పాల్గొనడం విశేషం.

# మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం








**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షుచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబెద్కర్ దిక్సూచి అంబెద్కర్ అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబెద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె







**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన రూ 3 కోట్ల 94 లక్షలతో మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మండలంలో అభివృద్ధి పనులతో శంకుస్థాపనలతో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతికి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్రమంలోనే మండల పరిధిలోని మొండివర్రే, నాగుపల్లి,నాచారం, గణేష్ పహాడ్, మందలపల్లి,ముష్టిబండ, వడ్లగూడెం, లచ్చాపురం, బాలరాజు గూడెం, పట్వారి గూడెం, గ్రామాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు మండల ప్రజలు ఎమ్మెల్యే జారేకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న సామాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని ఆయన ఆశయ సాధన కోసం ఆయన ఏర్పాటు చేసిన హక్కులకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తుందన్నారు. ఈ దిశలోనే ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను హరిజనవాడల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రరెడ్డి, కో. పి ఆర్ డి ఈ శ్రీధర్, ఆపరేటివ్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, రావు గంగాధరరావు,పగడాల రాంబాబు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ (రాధయ్య ) ఉద్యమ నేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, పర్వత నేని ప్రసాద్, యువ నాయకుడు సాయిల నరసింహారావు, రొయ్యల కుమార్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, దొడ్డ భాస్కరరావు, చిన్న శెట్టి సత్యనారాయణ, పసుమర్తి పెద్దబాబు, మాజీ సర్పంచ్ కొరసాసాగర్, మడకం రాజేష్, కురసం శ్రీనివాసరావు,చీకటి శ్రీనివాసరావు, మండల పంచాయతీ అధికారి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్

### విజేత గా అన్నపురెడ్డిపల్లి టీం



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండల పరిధిలోని రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట మండలాల ఉపాధ్యాయులు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు.ఈ క్రికెట్ పార్లమెంట్లో అన్నపురెడ్డిపల్లి టీం విజేతగా నిలిచింది. విజేతలకు ప్రీమియర్ కప్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా భాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో నాలుగు మండలాల ఉపాధ్యాయులతో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తామని, ఈ సంవత్సరం గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించిన

భీమునిగూడెం ప్రధానోపాధ్యాయులు అగ్గి రవి జ్ఞాపకార్థం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ దారావత్ రమేష్, అన్నపురెడ్డిపల్లి టీం కెప్టెన్ బి రామ్ కుమార్, ములకలపల్లి దమ్మపేట చంద్రుగొండ టీం కెప్టెన్ల మెంద కిషోర్, చందావత్ రాము, భూక్యా సిద్దు, గంగాధర్, బిచ్చ నరేష్, బాబు లాల్, కృష్ణ, జయరాం, శ్రీను, నారాయణ, కుమార్, బాలు, మధు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 15 ఏప్రిల్ 2025

# డా.బిఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం

### -మండలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఎర్రుపాలెం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్, పోలీస్ స్టేషన్ లో మండల పరిషత్, వివిధ శాఖల ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించి , చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ , బిఆర్ఎస్ , నవతరం గ్రూప్ ఆధ్వర్యంలో ...సిపిఎం, బిజెపి, సిపిఎం పార్టీల అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన పేద కుటుంబంలో పుట్టినా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నటు వంటి మహానుభావుడు అని అన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం



పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దివ్యల వీరయ్య మాట్లాడుతూ...ఎన్నో ఉన్నత పదవులను సైతం తునప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. బిజెపి అధ్యక్షులు నరసింహారావు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. బి ఆర్ఎస్ పార్టీ సెక్రెటరీ వై.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నవతరం గ్రూపు నాయకులు మేకల రమేష్ మాట్లాడుతూ... ఆయన జీవితం యువతరానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# పిండిప్రోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నూతన అంబేద్కర్ విగ్రహాన్ని పిండప్రోలు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కంపాటి బాబు సొంత ఖర్చులతో విగ్రహాన్ని ఏర్పాటు చేయగా విగ్రహ ప్రారంభోత్సవానికి తిరుమలాయపాలెం మండల అధికారులు ఎంపీడీవో షేక్ షీలార్ సాహెబ్,ఎమ్మార్వో జి సుధీర్ ,ఎస్సై కూచిపూడి జగదీష్, డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# ముగిసిన అంకమ్మ జాతర...

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మల జాతర సోమవారంతో ముగిసింది.జాతర ఆఖరి రోజు కావడంతో అనేక ప్రాంతాల నుండి భక్తులు అత్యధికంగా పాల్గొనీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అత్యధిక ప్రభలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో యాదవ సంఘం వారు తయారుచేసిన మేకపొట్టేలతో ప్రభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ ప్రభను దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రారంభించి భక్తులను



ఉత్సాహపరిచారు. అంతేకాకుండా జాతరలో మూడవరోజు మహా అన్నదాన కార్యక్రమం జాతర కమిటీ నిర్వహించింది.ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ కొమరవెల్లి మల్లన్న స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్,గోపిశెట్టి నాగేశ్వరావు లు దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీదొడ్డ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు.ఈ అన్నదానానికి సుమారు నాలుగు వేల మందికి పైగా పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు,దిరిశాల వెంకటయ్య,గోన వేలాద్రి,నున్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కిండ్లి రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**




మండల పరిధిలోని బంజర గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ జయంతి వేడుకలను కిండ్లి రూరల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు వి అనూష ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ అత్యున్నత విద్యావేత్త,అసమానతపై పోరాడిన ధీరోదాత్త,సకల జనుల సంక్షేమం కోరిన సామాజిక వేత్త, భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కీలక భూమిక పోషించిరని అన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో అంబేద్కర్ వెలుగులు నింపారని కొనియాడారు.కుల వివక్ష నిర్మూలనలో ఆయన కృషి మరువలేనిదని తెలిపారు. తమ కిండ్లి వెల్ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో కుల వివక్ష, అంటరానితనంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ధరావత్ వెంకటేశ్వర్లు,రంగా,దేవా నాయక్,రామకృష్ణ, పంతులు, సొసైటీ సభ్యులు రమేష్,పుల్లారెడ్డి, కనకవల్లి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### -కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ కొనియాడారు. సోమవారం అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ పాల్గొన్నారు. న్యాయవాది, రాజ్యాంగ శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూ వారు వేసిన బాటలో పయనించడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. 50 డివిజన్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అంబేద్కర్ ప్రజా చైతన్య బాట అన్నదానం

### -ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన లింగాల రవికుమార్

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**





బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ సారధ్యంలో అంబేద్కర్ ప్రజా చైతన్య బాట నిర్వహించడం జరిగింది అనంతరం అన్నం సేవా ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశించిన సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు అంబేద్కర్ ప్రజా చైతన్య బాట కార్యక్రమాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ తదితరులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కొప్పుల చంద్రశేఖర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వివిధ ప్రజా సంఘాల ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### - బిజెపి నేత డాక్టర్ పాపారావు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**





బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని బిజెపి జిల్లా నాయకులు డాక్టర్ శీలం పాపా రావు కొనియాడారు. సోమవారం అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. న్యాయవాది, రాజ్యాంగ శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూ వారు వేసిన బాటలో పయనించడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు.

సూర్య

www.suryaa.com

మంగళవారం 15 ఏప్రిల్ 2025

# స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు..

## -నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్.. అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస రెడ్డి

## -బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు, నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని వారు తెలిపారు. అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలను ఆయుధంగా మలచుకుని డా. బిఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని అన్నారు. ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహానీయుని తలచుకోవాలని చెప్పారు. డా. బిఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని తెలిపారు.





ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వారని, సామాజిక, ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని, మహానీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మానవాళికి దిశానిర్ధేశం చేసిన మహానీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు. డా. బిఆర్. అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని అన్నారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని తెలిపారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చాటిచెప్పారన్నారు. బిఆర్. అంబేద్కర్ రచించి రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. అంతకుముందు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

### : వైరా ఏసీపీ రహెమాన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జటపీట రవి అనే వ్యక్తి వద్ద ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తున్న మల్లుపల్లి గ్రామానికి చెందిన వివాహితుడైన ఓరుసు నరసింహారావు 30 సం,, అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను మాయ మాటలతో ఏప్రియల్ 8 న కిడ్నాప్ చేశారని బాలిక తల్లిదండ్రులు ఏప్రియల్ 10న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని వైరా ఏసీపీ రహెమన్ తెలిపారు. అప్పటికే సెలవు పై వెళ్లిన కొణిజర్ల ఎస్సై ఈరోజు తిరిగి విధులకు హజరైయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈరోజు బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు వచ్చి బాలిక కిడ్నాప్ కేసులో రామనరసయ్య నగర్ కు చెందిన జటపీట రవి ప్రోద్బలంతోనే తన మోటార్ సైకిల్ ఇచ్చి కిడ్నాప్ కు సహకారింవారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కొణిజర్ల ఎస్సై జటపీట రవి కి ఫోన్ చేసి మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ కు రావాలని సూచించారు. కిడ్నాప్ కేసుతో నాకు సంబంధం లేదని జటపీట రవి ఫోన్ కాల్ కాట్ చేశాడని తెలిపారు. ఓ మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ రావాలని సూచించిన కొణిజర్ల ఎస్సై పై వేధిస్తున్నారంటూ.. అసత్య ఆరోపణలు చేస్తూ.... పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా వీడియో పోస్ట్ చేసి పోలీసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేయడం సరికాదని అన్నారు. కిడ్నాప్ కేసును త్వరలోనే చేధిం చడం జరుగుతుందని, ఈ కేసులో ప్రత్యే క్షంగా, పరోక్షంగా సహకారించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఖమ్మం జిల్లా తెలంగాణ పంచాయతీ సెక్రటరీల ఫోరం ఎన్నిక

### ( టిఎన్జీవోస్ యూనియన్ అనుబంధం)









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈరోజు టీఎన్జీఎస్ యూనియన్ కు అనుబంధంగా ఖమ్మం జిల్లా తెలంగాణ పంచాయతీ సెక్రెటరీల ఫోరం ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ వ్యవహరించారు. సింగిల్ సెట్ నామినేషన్లు దాఖలు కావడంతో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీల ఫోరం ఏకగ్రీవంగా కమిటీ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రి తాళ్లూరి శ్రీకాంత్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన పంచాయతీ సెక్రెటరీల ఫోరం కార్యవర్గాన్ని టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ అభినందించారు. పంచాయతీ సెక్రటరీల సమస్యలు పరిష్కరించడంలో వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు తెలిపారు. టిఎన్జీవోస్ యూనియన్ బలోపేతానికి పంచాయతీ సెక్రెటరీలు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బలరాం , ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణటిఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు నూతనంగా ఎన్నికైన పంచాయతీ సెక్రటరీల కమిటీ ఫోరం అధ్యక్షులుగా ఎండి ఫజల్, కార్యదర్శిగా ఎం.రామారావు, అసోసియేట్ అధ్యక్షులుగా బి.సైదులు కోశాధికారిగా ఎస్.వినోద్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఎం.గాంధీ నాయక్, కే.ఉపేందర్, భారతి జాయింట్ సెక్రటరీలుగా కే.వంశీ ఎన్.రఘు ఎస్ .అనిత,ఆఫీస్ సెక్రటరీగా ఎన్. ఉదయ్ స్పోర్ట్స్ సెక్రటరీగా పి .శ్రీనివాస్ పబ్లిసిటీ సెక్రటరీగా పి .వేణుగోపాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం .రవి ప్రసాద్ ఈసీ మెంబర్లుగా రమేష్ ఏ. సురేష్ ,విజయ్ వీ. నరసింహారావు ఎన్నికయ్యారు.

## మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.



సోమవారం హైదరాబాద్ లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ.

సూర్య
www.suryaa.com
మంగళవారం 15 ఏప్రిల్ 2025

# ఎర్రగడ్డ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గద్దల సుధాకర్ మరియు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈ సమాజానికి చేసిన సేవలను కొని ఆడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామనీ సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందుకే ప్రపంచంలో ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని అందుకే ఆయన అందరివాడు అయ్యాడని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం పని చేయాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక్క వర్గానికో సొంతం కాదు అని ఆయన అన్నారు . ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడు. వారికి రిజర్వేషన్లు, హక్కులు కల్పించడమే కాదు.. విధులను కూడా సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరెవరికీ ఎంత రిజర్వేషన్ల ఉండాలి.. ఎంత వేతనాలు తీసుకోవాలో, సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా వివరించారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో చీమ లక్ష్మయ్య సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ టేకుమట్ల బాబు బెల్లం రమేష్ గోవింద సుధాకర్ గోవింద వెంకటనారాయణ గుగ్గిళ్ళ కళ్ళయ్య పోలేపొంగు వెంకయశ్వర్లు గోవింద మంగయ్య గుగ్గిళ్ళ ముత్తయ్య గుగ్గిళ్ళ శేఖర్ గోవింద బొందయ్య పోలేపొంగు రామ్మూర్తి గోవింద బాబు గుగ్గిళ్ళ లక్ష్మీనారాయణ అద్దంకి తిరుమలి పేరెల్లి శ్రీను జిల్లా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# డా.బిఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం

## - మండలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**





రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు బోనకల్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని స్థానిక తహశీల్ కార్యాలయంలో డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంఈఓ దామాల పుల్లయ్య లతో పాటు వివిధ శాఖల ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. బోనకల్,లో పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, వైసీపీ, జనసేన ఎంఆర్పిఎస్ నాయకులు, రావినూతలలో బిజెపి, సిపిఎం శ్రేణులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బోనకల్ నుండి రావినూతల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఉన్నతాధికార హోదాలు, ధనార్జన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయని చెప్పారు. ఎన్నో ఉన్నత పదవులను సైతం తునప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారత రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. మహిళలను విచక్షణకు, అవమానాలకు, అన్యాయానికి, అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు. అంబేద్కర్ కోరింది ప్రజాస్వామిక పంథా, ఆశించింది ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం అన్నారు. నైతిక విలువలతో కూడిన శాంతియుత ప్రజాజీవనం స్వతంత్ర సమానత్వం ప్రాతిపాదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే ఆశయమని అన్నారు. అంబేద్కర్ జీవితం సమకాలిక సమాజానికి, ముఖ్యంగా యువతరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, కాంగ్రెస్ యువనేత బిపి నాయక్, నాయకులు బండి వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, గుగులోతు రమేష్, సూర్యదేవర సుధాకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మండల నాయకులు బంధం శ్రీను, బానోత్ కొండ, గుండపనేని సుధాకర్ రావు బంధం నాగేశ్వరరావు, పారా ప్రసాద్, ఇంటికాల శ్రీను, గద్దల వెంకటేశ్వర్లు, యంగల కనకయ్య, గుగులోతు శ్రీను, సిపిఎం నాయకులు మడిపల్లి గోపాలరావు, సురేష్, దొండపాటి నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీను, బిజెపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ, బిజెపి మండల కార్యదర్శి తాళ్లూరి మౌనిక, గిర్ధావర్ నవీన్, బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో వియ్యం బంజర కొత్తగూడెం రోడ్లో గ్యాస్ సిలిండర్ లతో సిపిఎం నాయకులు నిరసన చేపట్టారు. గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్రోలు, గ్యాస్, డీజల్ ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు విఠల్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు బడుగు బలహీన వర్గాల ప్రజలు జీవించే పరిస్థితి లేకుండా పోయిందని విమర్శించారు. పెట్రోలు డీజిల్ పెరగడంతో దాని ప్రభావం నిత్యవసర వస్తువుల మీద పడుతుందని కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి మీద అధిక భారం మోపుతుందని అన్నారు. తక్షణమే పెంచిన ధరలు తగ్గించి సామాన్య ప్రజానీకాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు చలమాల విఠ్రావు, గాయం తిరుపతిరావు, నల్లమల ప్రతాప్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన వైరా ఏసిపి యంఏ రెహమాన్

**వైరాసూర్యమేజర్ న్యూస్::**



వైరా మండల కేంద్రంలో అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు స్థానిక ఏసీపీ రెహమాన్ చేతుల మీదగా అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు.వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ప్రజలు ప్రమాద నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏసిపి రెహమాన్, అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు సిబ్బంది వీరభద్రం,సురేష్ కుమార్, నరేష్, కే. వీరభద్రం, గోపాలరావు,ప్రకాష్ రావు పాల్గొన్నారు

# భూ భారతి సేవలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు దృశ్య శ్రవణ మాధ్యమం(వీడియో కాన్ఫరెన్స్) ద్వారా సోమవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని దృశ్య శ్రవణ మాధ్యమం(వీడియో కాన్ఫరెన్స్) ద్వారా బోనకల్ రైతు వేదిక నందు భూభారతి సేవలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. దీంతో నేటినుండి భూముల రిజిస్ట్రేషన్లు భూ భారతి పోర్టల్ ద్వారా ప్రారంభం అవుతాయని ప్రభుత్వాధికారులు వెల్లడించారు. భూ భారతి పోర్టల్ లో రాష్ట్రం లోని ప్రతి ఒక్క ఎకరా భూమికి సంబంధించిన వివరాలు నమోదు చేశారు. భూ విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, తండ్రి పేరు మార్పులు, చేర్పులు మరియు భూ లావాదేవీల్లో అవకతవకలు జరగకుండా ఉండేలా పోర్టల్ ను రూపొందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కువ ార్, మధిర అత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, అత్మ డైరెక్టర్ కందుల పాపారావు, నల్లమోతు సత్యనారాయణ, వ్యవ సాయ విస్తరణ అధికారులు నాగినేని నాగ సాయి, బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, షేక్ హుస్సేన్ సాహెబ్, పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు జడ్జిని సత్కరించిన విఎం బంజర వాసులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కాజా శరత్ దంపతులు వియ్యం బంజర గ్రామంలోని తన బంధువు ఇంటికి వచ్చి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. భద్రాచలంలో రామచంద్ర మూర్తిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో వియ్యం బంజర్ గ్రామంలోని తన బంధువు గోగినేని రమేష్ ఇంటి వద్దకి న్యాయమూర్తి రావడంతో వియ్యం బంజర గ్రామంలోని పలువురు న్యాయమూర్తి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా అధికారులు

## - బాబాసాహెబ్ అంబేద్కర్ దారిలో నడవాలి", - కలెక్టర్ జితేష్.వి.పాటిల్





**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర యంలో ఘనంగా నిర్వహించారు. జయంతివేడుకలకు మారపాక రమేష్ కన్వీనర్ గా వ్యవహరించిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి .పాటిల్ పాల్గొని మాట్లాడుతూ బాబాసా హెబ్ అంబేద్కర్ హక్కుల లేని సమాజంలో హక్కులు కల్పించిన మహాత్ముడు.ఆయన దారి అనుసరి ంచాలంటే బిడ్డల చదువు కోసం పోరాడాలి.మనందరం సమానత్వంతో, గౌరవంగా బ్రతకడానికి ఆయన రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారు.ప్రతి పౌరుడు ఆయన స్ఫూర్తిని తీసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నిజమైన మార్గదర్శకాలు. ఆయన కోసం మాట్లాడాలంటే విద్య కోసం మాట్లాడాలి.అంబేద్కర్ ఆలోచనలు, మాటలు తనకు దారి చూపాయని, నేడు తాను ఈ పదవిలో ఉండగలిగిన దానికి కారణం ఆయన చూపిన మార్గమే" అని పేర్కొన్నారు.అతిథిగా హాజరైన కొత్తగూడెం శాసనసభ సభ్యులు,సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని,ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జాయింట్ కలెక్టర్ విద్యా చందన,ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య,అంబేద్కర్ జయంతి కన్వీనర్ మారపాక రమేష్ కుమార్,జే.బీ.శౌరి,మద్దెల శివకుమార్,కూసపాటి శ్రీనివాస్,న్యాయవాది యెర్రా కామేష్,మంద హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

---

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## - అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు







**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రప టానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని అన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆధ్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి యువతకు ఆదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహ మాన్, ఏస్బీ ఇన్స్ పెక్టర్లు నాగరాజు, శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, లాల్ బాబు, ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం...

## - ఘనంగా భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఎంపీడీవో, తాసిల్దార్, లంక సాగర్ పిహెచ్సిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెనుబల్లి అంబేద్కర్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వియ్యం బంజర అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మానవహక్కుల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ సంఖ్యలో హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పోడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రపంచ దేశాల రాజ్యాంగాలలో గొప్పదైన రాజ్యాంగం భారత రాజ్యా ంగం అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని అందించిన బిఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలతో భారతీయులంతా ఒక్కటే అని ప్రపంచ దేశాలలో ఉన్నతంగా నిలబడ కలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు వంకాయలపాటి వెంకటేశ్వ రావు, పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, గూడూరు మాధవరెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, బొర్రా కోటేశ్వరరావు, ఈడ కమలాకర్, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ నిరంజన్, అన్నపరెడ్డి శ్రీనివాస్, సిపిఎం నాయకులు చలమాల విఠల్రావు, గాయం తిరుపతిరావు, రాజేశ్వరరావు, తడికమళ్ల చిరంజీవి, బిఆర్ఎస్ నాయకులు కనగాల వెంకట్రావు, చెక్కిలాల మోహన్రావు, కొప్పుల గోవిందరావు, తేజావత్ తావు నాయక్, వంగా గిరిజపతి, చిన్న పండు, మల్లెల శ్రీనివాసులు, షేక్ గౌస్, మరకాల చంటి, మరకాల వెంకీ, మాల మహానాడు నాయకులు మేకతొట్టి కాంతయ్య, డాక్టర్ కాంతారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు కొలిక్కిపోకు వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకటేశ్వరావు, కాటినేని శ్రీనివాసులు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పెనుబల్లిలో పానేం నాగేశ్వరరావు, మద్దిల పుల్లయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్

## - బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు



**కొత్తగూడెం టౌన్, సూర్య, (మేజర్ న్యూస్)-** స్వాతంత్ర్య భారతదేశానికి పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ దేశం గర్వించదగ్గ ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, రాజ్యాంగ శిల్పి అని అన్నారు. దేశంలో వెళ్ళూనుకున్న అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాడని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశాడని గుర్తు చేశారు. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న అనేక హక్కులను, స్వేచ్ఛను కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు రాజులు సీతారాం నాయక్, ఎడ్లపల్లి శ్రీను, కొత్తగూడెం అసెంబ్లీ కో-కన్వీనర్ బూడిగం రవి, గంధంపల్లి ప్రసాద్, చొప్పరి క్రాంతి, చారి, నవీన్, వీరన్న, దోమల రమేష్, మేకల రామారావు, పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## -జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు

## -క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల మహిళల సాధికారతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు దీర్ఘ దృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి దార్శని కతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారుప్రజల హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని ఆయన ఆశయాలను సహకారం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శ్యాంబాబు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు ఏడు నూతల బుచ్చి రామారావు పులి కృష్ణార్జునరావ్ ఏపూరి రాజారావు ఉంద్రు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి అంబేద్కర్ యూత్ విరాళం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన చౌడారం గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి సడియం వంశి వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతు సాయంగా పెనుబల్లి గ్రామ అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు రూ.16వేలు విరాళాలుగా సేకరించారు. దురదృష్టవశాత్తు చికిత్స పొందుతూ సడియం వంశి మృతి చెందడంతో సేకరించిన మొత్తాన్ని తల్లిదండ్రులకు అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 15 ఏప్రిల్ 2025

# డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- అక్రమ నిర్మాణాలకు అనుమతిచ్చిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి**

**- నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు**

**- విలేకరుల సమావేశంలో సేవా అధ్యక్ష కార్యదర్శులు కొణిదెన మురళి, బి లక్ష్మారెడ్డి ఆవేదన**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్ధతిలో నకిలీ పహాణీ సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు, చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు 'స్మాల్ ఎంటిటైల్స్ వెల్ఫేర్ అసోసియేషన్' (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి. లక్ష్మారెడ్డి లు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ సర్వేనెంబర్ 138 నుండి 145, 159, 160 లలో 55 ఎకరాల భూమిని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి, ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా వీటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణీలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సహకారంతో 2018-19 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం, దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఎమ్ఎల్ఏ - 2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'భూ భారతి' చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. 1987లో ఇంటి నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసుకున్న కొందరు చిరుద్యోగులు నేడు ఆ భూమిలో సొంత ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. పదవీ విరమణపొంది ఆర్థిక, శారీరక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.




## ప్రభుత్వ ఎస్సి హాస్టల్ (బి) నందు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర హాస్టల్ (బి) నందు, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత "భారతరత్న" డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, వారి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని ఆటంకాలు వచ్చినా, బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో చదువును కొనసాగించాలని, భవిష్యత్తులో గొప్ప పౌరులుగా ఎదగాలని చెప్పడం జరిగింది. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, భారత రాజ్యాంగం ప్రతులను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది జీ.నరేష్, జి.వెంకన్న, ఎ.విజయ్, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీర నారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిటైర్డ్ సీఐ పీ నాగయ్య , ఎల్ హెచ్ పి ఎస్ గౌరవ సలహాదారులు బి వీరన్న నాయక్ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బానోతు బద్రు నాయక్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య ఉపేంద్ర బాయి , బి. జ్యోతి, ఉపాధ్యక్షులు కే. స్పందన, విజయ లు మాట్లాడారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి , వర్ధంతి కార్యక్రమాల ద్వారా చిటపటాలకు పూలమాలలు వేసి , నివాళులు అర్పించడంతో మన బాధ్యత తీరిపోదని అన్నారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి విషమ పరిస్థితి ఏర్పడిందని , రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటిత ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు భవిష్యత్ తరాలకు కూడా అందాలంటే మన రాజ్యాంగం మన ప్రజాస్వామ్యం దేశంలో వర్ధిల్లే విధంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రమీల ,ఝాన్సీ ,దుర్గాభవాని ,పీ .లక్ష్మి ,కవిత ,లలిత, శ్రీదేవి, కే .లక్ష్మీ ,అమృత ,సంధ్య ,నాగలక్ష్మి, రమణి ,జ్యోతి ,స్వాతి ,సుశీల ,లక్ష్మీబాయి ,రారా దేవి ,అన్నమ్మ ,విజయ భాయి ,చంద్రావతి ,రవీందర్ ,వీరన్న ,నాగేశ్వరరావు ,రవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు స్ఫూర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**-డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** కామేపల్లి మండలం పెంజరమడుగు గ్రామం అంబేద్కర్ యువజన సంఘం పెంజరమడుగు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు నారు అట్టి విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయ శాఖ మంత్రిగా ఎన్నో పదవులను అవరోధించి దళిత జాతుల అభ్యున్నతికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు అన్నారు ఈ కార్యక్రమంలో కనక పూడి వీరస్వామి గంద్రు వెంకన్న పడిశాల వెంకన్న జంగం వెంకయ్య కొండపల్లి మధు డాక్టర్ మునగలేటి వీరస్వామి రాములమ్మ మరియు అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు గతపాటి నాగరాజు లక్ష్మీనారాయణ అఖిల్ దినేష్ అజిత్.

## బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

**-రాష్ట్ర ప్రజలందరికీ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం పార్లమెంట్ పరిధి ఖమ్మం నగరంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు , కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లత కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, మన రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు. సమాజంలో సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, విద్యా ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన త్యాగాలు, తత్వాలు ప్రతి భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు.డా. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకుంటూ, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడానికి అందరం కట్టుబడి ఉండాలన్నారు. మనం కేవలం ఆయన జీవితాన్ని జ్ఞాపకం చేసుకోవడం కాదు, ఆయన కలల భారతాన్ని నిర్మించడానికి నడుం బిగించు కోవాలని,అంబేద్కర్ జయంతి రోజున మనం అందరం సమానత్వం, సహనశీలత ఐక్యతకు పునఃఘర్షణ చేయాలన్నారు. అంబేద్కర్ గ ఏదైతే ఈ దేశ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి నిమ్నజాతుల అభివృద్ధి కొరకు అనేక అంశాలను రాజ్యాంగంలో పొందుపరిస్తే రాజకీయ పార్టీలు వాళ్ల ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు వాటిని తుంగలో త్రొక్కి అనేక అక్రమాలకు పాల్పడ్డారనీ, గతంలో వాజ్ పాయ్, నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పనిచేశాయి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మంద సరస్వతి, విజయ రెడ్డి, రుద్ర ప్రదీప్, పిల్లలమర్రి వెంకట్, అచటి కోటేశ్వర రావు, కందుల శ్రీ కృష్ణ, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి వైరా పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**వైరా సూర్యమేజర్ న్యూస్::**



భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ అధ్యక్షతన వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వైరా పాత బస్టాండ్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇన్ని సంవత్సరాలు రాజ్యాంగమన్న అంబేద్కర్ గారాన్న సామాన్యులకు తెలియకుండా చేయడమే కాకుండా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని సోమవారం అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా దేశమంతా ఒక పండగ వాతావరణం నెలకొన్నది అంటే అది అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల బిజెపి మరియు మన ప్రధాని మోడీ గారి కి ఉన్న ప్రేమ అభిమానాలే ఇన్దుకు తార్కాణం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింత నిప్పు రామారావు, ఓర్సు శ్రీనివాస్, మాదినేని సత్యనారాయణ చెరుకూరి కృష్ణారావు, మద్దినేని వెంకట సుభాష్, వల్లెపు అనిల్, కూరగాయలు దిలీప్, మెరుగు ముత్తయ్య, పాల్గొన్నారు

# సాహిత్య సాదుకి మరో బిరుదు

**ఖమ్మం జిల్లా కల్లూరు :సూర్యమేజర్ న్యూస్:**



కల్లూరు మండలం వీరబ్రహ్మేంద్ర నగర్ వాసి సహజ కవి యంవివి ప్రసాదు (సాదు)కి రామదాసు సాహితీ కళాసేవా సంస్థ ఆధ్వర్యంలోది 13.04.25 ఆదివారం త్యాగరాయ గాణసభ చిక్కడపల్లి హైదరాబాద్ నందు ప్రముఖుల సమక్షంలో జ్ఞాపికతో పాటు"సాహిత్య సుధాకర" బిరుదుతో ఘనంగా సన్మానిచ్చారు.ప్రసాదు యంవివి(సాదు) గంతలో నంది అవార్డుతో పాటు 5 ప్రపంచ రికార్డులను నమోదు చేసుకున్నారు.ప్రసాదు(సాదు) మాట్లాడుతూ నా సాహిత్యాని గౌరవించి సన్మానం చేసిన రామదాసు సంస్థ అధ్యక్షులు డా.శ్రీ దూత రామకోటేశ్వరావు కి,డా. రాజ్ గోపాల్ కికుసుమ ధర్మ పీఠం అధ్యక్షులు డా. రాధ కుసుమ కి అభినందనలు తెలిపారు. స్థానిక గ్రామవాసులు సాహిత్యాభిమానులు ప్రసాదును కొనియాడుతూ భవిష్యత్తులో ఇంకా రాణించాలని అభినందనలు తెలిపారు.

# వైరా టౌన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను విద్యుత్ శాఖ డిఈఈ బండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైరా టౌన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ ఏడిఈ కిరణ్ కుమార్. వైరా టౌన్ సెక్షన్ ఏఈ పచ్చిగళ్ళ సుందర్ కుమార్ వైరా టౌన్ రూరల్ సెక్షన్ ఏఈ. వెంకట సాయి వైరా టౌన్ లైన్ మెన్ కర్లకంటి శ్రీనివాసరావు ఫోర్ మెన్ సేతు రాం యల్ ఐ. సీతయ్య యల్ యం పికృష్ణయ్య ఏయల్ యం నెహ్రూ బి. వీరభద్రం , ఓబుల్ గోపాల రెడ్డి .బషీర్ తదితరులు అంబేద్కర్ జయంతి వేడుక మహోత్సవాన్ని అందరూ ఘనమైన నివాళి అర్పించారు.

# అధికారులు నిర్లక్ష్యం,అకల వర్షాల కారణంగా ధాన్యం రైతులు ఆగమాగం

## –తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**వైరాసూర్యమేజర్ న్యూస్::**



అకాల వర్షాలు కి తోడు అధికారులు నిర్లక్ష్యం మూలంగా ధాన్యం రైతులు ఆగమాగం అవుతున్నారు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.ఆదివారం రాత్రి ఖమ్మం జిల్లాలో కురిసిన వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు రైతు సంఘం బృందం వైరా మండలం లో ధాచ్చాపురం ,గరికపాడు, గోల్లెన్ పాడు గ్రామాల్లో పరిశీలించింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయిన సకాలంలో గన్ని సంచులు సరఫరా చేయకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో 15 రోజులు నుంచి పడిగాపులు కాస్తున్నారు అని అన్నారు, ఈ పది రోజుల్లో మూడు సార్లు గాలి దుమారం, వర్షం వచ్చి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మిషన్ ద్వారా తూర్పారబట్టిన గన్ని సంచులు అందుబాటులో లేకపోవడం కాటాలు వేయడం లేదు అన్నారు అధికారులు గన్ని సంచులు అవసరమైన మేరకు రైతులకు సరఫరా చేయకపోవడంతో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతం 13,14 శాతం కు ఎండిపోయి నష్టం జరుగుతుంది అని అన్నారు,ఆకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు,గరికపాడు సోసైటి మాజీ వైస్ చైర్మన్ మాగంటి తిరుమలరావు, శీలం వెంకటరెడ్డి, , అమరనేని వెంకటేశ్వంరావు,వెంపటి రాజా ఆళ్ళ శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, ప్రసాద్, గోవర్ధన్ , కంచర్ల శ్రీనివాసరావు మాడపాటి రాజేష్ పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ ప్రారంభోత్సవం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మండలం లోని పెంజరమడుగు గ్రామంలో జరిగిన అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి టి జి ఐ డి సి.చైర్మన్ మువ్వా విజయబాబు గారు పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రాసిన రాజ్యాంగం మన దేశానికి ఒక దిశానిర్దేశం అయింది అని, ఆయన కలలు కన్న సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యం అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ న్యాయం సమానత్వం హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ గారి మార్గదర్శనాన్ని అనుసరిస్తూ పని చేస్తోందని దేశ ప్రజల హక్కులను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లితెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్ హెర్ ఫర్ కమిషనర్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చరణ్ రెడ్డి గారు, కామేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి. పిఎసిఎస్ కామేపల్లి ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు. వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ. మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య.నాయకులు, కార్యకర్తలు, వివిధ పక్షాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# అంబేద్కర్ విగ్రహం వద్ద నివాలిఅర్పించిన జర్నలిస్టులు

**వైరాసూర్యమేజర్ న్యూస్::–**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వైరాలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పలువురు జర్నలిస్టులు పూలమాల ఏసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూతకాని ప్రేమ్ చంద్ ,పులికృష్ణార్జునరావు, ఏపూరి రాజారావు, అదురి ప్రేమ్, ఆది శ్రీకాంత్, సత్తెనపల్లి లక్ష్మాచారి ,మహేష్ మరియు దేవి ద్ తదితరులు పాల్గొన్నారు,.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



అణగారిన వర్గాల ప్రజల బానిస సంకెళ్ళను తెంచి, దేశ ప్రజలకు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం, మనుషులందరూ సమానులే అని, సమాన హక్కులు కల్పించిన మహనీయుడు, ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి దరిపల్లి అనంతరాములు విద్యాసంస్థల అధినేత డాక్టర్ కిరణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ తోపాటు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనల్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, రెయిన్బో సంస్థ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహానికి అంత్య క్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఇటీవల ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలో దంసలాపురం గేట్ ఖమ్మం రైల్వే స్టేషన్ లో మధ్యలో గుర్తు తెలియని 35 సంవత్సరాల మగ వ్యక్తి గుర్తు తెలియని రైలు ఢీకొని మృతదేహం మొక్కలు మొక్కలై పడి ఉండగా మృతదేహాన్ని రైల్వే పోలీస్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరచడం జరిగినది. ఇప్పటివరకు ఈ మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాథ మృతదేహం గా భావించిన ఖమ్మం రైల్వే పోలీసులు మృతదేహాన్ని అంత్యక్రియల కొరకు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని పోలీస్ వారు వైద్యశాల సిబ్బంది సమక్షంలో కుళ్ళిపోయి ముక్కలు ముక్కలైన మృతదేహాన్ని మూటగట్టుకొని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి అన్నం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దహన సంస్కారం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సొమ్ము పాలకుల పాలు

**-నాసిరకం నిర్మాణం అంటూ పలుపత్రికలలో ప్రచురణ**
**-మామ్ముళ్ళకే మద్దతు పలికిన అధికారులు**
**-గాలిదుమారానికి కుప్పకూలిన 90లక్షల నిర్మాణం**
**-గుత్తేదారుపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న రైతున్నలు**





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**
రైతుల సొమ్ము పాలకుల పాలు అన్న చందంగా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మిస్తున్న రైస్ మిల్లు చిన్నపాటి గాలి దుమారానికే కుప్పకూలింది.రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘం ద్వారా సుమారు రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నాబార్డు నిధులతో రైతుల సౌకర్యార్థం నిర్మిస్తున్న రైస్ మిల్లు ఆదివారం వచ్చిన గాలి వానకి కుప్పకూలిందని తెలిపారు. రైస్ మిల్లు నిర్మాణ ప్రాంగణంలో సుమారు 21 లక్షలతో నిర్మించిన రేకుల షెడ్డు గాలి దుమారానికి పదిలంగా ఉన్న కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రైస్ మిల్లు మాత్రం కుప్పకూలటం వెనక నాసిరకం నిర్మాణమే కారణమని రైతులు ఆరోపిస్తున్నారు.గతంలో కూడా రైస్ మిల్ నిర్మాణం పై నాసిరకం నిర్మాణం అంటూ అధికారులకు ఫిర్యాదు చేసిన,పలు పత్రికలలో వార్తలు ప్రచురించిన మామూళ్లకే మద్దతు పలికిన అధికారులకు మాత్రం నిర్మాణ దశలో కన్నెత్తయిన చూడలేదని రైతుల ఆరోపిస్తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం వచ్చిన గాలి దుమారానికి గ్రామంలో ఒక్క రేకుల షెడ్డు,ఐదు కరెంటు స్తంభాలు మాత్రమే ధ్వంసమైనాయని,సుమారు 90 లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న రైస్ మిల్లు మాత్రం ఆదిలోనే హంసపాదు అన్నట్టు కుప్పకూలిందని రైతులు అంటున్నారు.అంగడి అమ్మి గొంగళి కొన్నట్టు కుర్నవల్లి సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతుల పరిస్థితి ఉందని వారు అంటున్నారు.అంచు దాబే గాని పంచ దాబు కాదు అన్నట్టు ఎన్నో అవినీతి ఆరోపణల మధ్య గుత్తేదారు ఏకచిత్రాధిపత్యంగా నిర్మాణం చేపట్టటం పలు ఆరోపణలకు, అనుమానాలకు తావిస్తుందని రైతులు అంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి శిథిలావస్థకు చేరిన నివాస గృహాలు సైతం గాలి దుమారానికి ధ్వంసం అవని కుర్నవల్లి గ్రామంలో రైతుల కష్టం సుమారు 90 లక్షలకు పైగా వెచ్చించి నిర్మాణంలో ఉన్న రైస్ మిల్లు కుప్పకూలటం పై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# వడగండ్ల వర్షానికి.. కూలిన ఇండ్లు

**-బాధితులను పరామర్శించి న్యాయం చేపిస్తానన్న ఏఎంసీ చైర్మన్**







**కల్లూరు ఏప్రిల్ 14 (సూర్య న్యూస్):**
గత రాత్రి విపరీతమైన ఈదురుగాలులతో కురిసిన వడగండ్ల వానకు మండలంలోని లింగాల గ్రామపంచాయతీ నందు పది ఇండ్లకి పైగా నేలకూలాయి. అర్ధాంతరంగా వర్షం పడి రేకులు విరిగిపోవడం వల్ల ఇంట్లో సామాగ్రి తడిసి ముద్దయి పాడైపోయాయి. ఇంట్లో విద్యుత్ తీగలు తెగిపోవడంతో టీవీ, ఫ్యాన్, సెల్ ఫోనులు, పిల్లల పుస్తకాలతో సహా బట్టలు తడిసి ముద్దవడంతో నివాసయోగ్యం లేక దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ పిల్లలతో సహా పక్కింటి ఇండ్లలో తలదాచుకోనే పరిస్థితి నెలకొంది. స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా దేవి బాధిత కుటుంబాలను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. అధికారులతో సమీక్షించి పరిష్కార దిశగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఏనుగు సత్యంబాబు, బాధితులు తేళ్లూరి వెంకటి, తేళ్ళూరి గోపాల్,తేళ్ళూరి సర్వేశ్వరరావు, తేళ్లూరి నాగరాజు, తేళ్ళూరి కృష్ణ, తేళ్లూరి రవి, కంచపోగు వెంకటి, కంచపోగు లక్ష్మయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోనూ వీడని బంధం....!

**-భార్య చనిపోయిన గంట వ్యవధి లోనే భర్త మృతి**
**-రామచంద్రాపురంలో అలుముకున్న విషాదఛాయలు**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మండలం లోని రామచంద్రాపురం గ్రామంకు చెందిన బూధాటి హనుమరెడ్డి (81),యశోధ (76) లు వృద్ధ దంపతులు వీరికి ఒక కుమారుడు ఉన్నారు.సోమవారం యశోధ ఇంట్లో ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో తలకు బలమైన గాయమైంది.దీంతో ఆమె ను ఖమ్మం లోని ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది.కాగా విషయం తెలుసుకున్న భర్త హనుమరెడ్డి కి గుండెపోటు కు గురైయ్యాడు.కుటుంబ సభ్యులు హాస్పిటల్ లో చేర్పించారు.చికిత్స పొందుతూ గంట వ్యవధిలోనే మృతి చెందాడు.ఇన్నాళ్లు పాటు కలిసి ఉన్న దంపతులు ఒకే రోజు ఇరువురు మృతి చెందటంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. భార్యభర్తలు మరణం లోనూ ఒక టిగా ఉన్నారని... వీరి బంధం విడదీయని అని పలువురు కొనియాడారు. మృతదేహాలను చూసేందుకు కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చారు. భార్య భర్తల అంతిక్రియలను కన్నీటి వీడ్కోలు మధ్య నిర్వహించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న గుంజలూరి శ్రీనుకి జిమ్ సైకిల్ బహుకరుణ

**-తోటమల్ల రమేష్ ఆధ్వర్యంలో జిమ్ సైకిల్ అందజేత**



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**
ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామానికి చెందిన గుంజలూరి బండి శ్రీను గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో కారణం చేత నడవలేని స్థితి ఉన్నాడు. విషయం తెలుసుకున్న తోటమల్ల సుకుమార్, బుధవారం తోటమల్ల రమేష్ ఆధ్వర్యంలో జిమ్ సైకిల్ అందజేశారు. త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని తెలిపారు తక్షణ ఆర్థిక సహాయం పై కుటుంబ సభ్యులు గ్రామస్తులు సుకుమార్ రమేష్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్ :-**
ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ ముత్యం చిన్న కృష్ణారావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని చెప్పారు.విశిష్ట అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోట వీరభద్రం మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితోనే ఈరోజు ఎస్సీ వర్గీకరణ జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని,కాంగ్రెస్ పార్టీ పేదల కు అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవీందర్ గారు,మాజీ ఎంపీపీ పగిళ్ల వీరభద్రం ,మాజీ ఉపసర్పంచి పగిళ్ల రామ్మూర్తి , ఎస్సీ కమ్యూనిటీ కన్వీనర్ ఆరెంపుల ఉపేందర్ ,రాయపాటి వేణు ,ఆరెంపుల రామ్మూర్తి ,ఆరెంపుల రామయ్య ,వేల్పుల కృష్ణమూర్తిగారు,పగిళ్ల లక్ష్మలు,ఆరెంపుల శ్రీకాంత్ ,మేకపోతుల నవీన్ ,మేకపోతుల నరేష్ ,రాయపాటి రమేష్ ,రామిశెట్టి వంశీ ,కొమ్ము రాజేష్ ,ఆరెంపుల భీమారావు ,ఆరెంపుల అచ్చయ్య ,గణేష్ ,హుస్సేన్ ,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామయూత్,జై భీమ్ సేన జిల్లా అధ్యక్షులు బద్రిసాయి , తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ గా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
స్థానిక తహశీల్దార్ గా వి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన తహశీల్దార్ మానిక్ రావు ను కలెక్టర్ కార్యాలయం కు ఆటాచ్ చేసిన విషయం విధితమే.అదే కలెక్టర్ కార్యాలయంలో ధరణి విభాగంలో సూపరిండెంట్ గా పని చేస్తున్న వి.వెంకటేశ్వర్లు ను నేలకొండపల్లి తహశీల్దార్ గా బదిలీ చేయటంతో ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు.బదిలీపై వెళ్తున్న మానిక్రావ్ నుంచి చార్జీ తీసుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు.బి.రవి, రియల్టర్ల సంఘం నాయకులు గుండా బ్రహ్మం. జోగుపర్తి శ్రీనివాసరావు, అనంత శేషగిరి,చిట్టెంశెట్టి వెంకటేష్, షేంషేర్,గోవింద్ తదితరులు నూతన తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## అంబేద్కర్ ఆశయాలనుకొనసాగిద్దాం!

**– డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ కామేపల్లి మండల పరిధిలోని రాయి గూడెం గ్రామంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమ ంలో ఆయన మాట్లాడుతూసమానత్వానికి శిల్పి, రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమే.జాతికి న్యాయం నేర్పిన మహా నేతకు నా ఘననమస్సులు.పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు...అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకంభారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని సేవలు స్మరిస్తూ ఘననివాళులు. అర్పించారు. ఈ కార్యక్రమంలో భానోత్ నర్సింహ నాయక్. శీలం పుల్లయ్య. జక్కంపూడి వెంకటేశ్వర్లు. ఉబ్బని ప్రసాద్. రాములు. బాబు. చిన్నబోయిన సత్యం. వీరబాబు. సత్తి చిట్టిబాబు. ఉబ్బని నాగార్జున. రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం






మధిర, సూర్య మేజర్ న్యూస్: మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో వేమిరెడ్డి స్రవంతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ చేసి పండ్లు మిఠాయిలు పంచి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి వేమిరెడ్డి స్రవంతిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బంగారు పతకం సాధించిన మిట్టపల్లి రాజ్యలక్ష్మి!

**– ప్రముఖుల నుండి వెల్లువెత్తుతున్న అభినందనలు, –సన్మానించిన ఆర్యవైశ్య మండల పట్టణ కమిటీ**

వైరాసూర్యమేజర్ న్యూస్ః–
ఇటీవల మైసూర్ దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పారాయణం పోటీల్లో వైరాకు చెందిన శ్రీ కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు కోడలు, వైరా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ సతీమణి బంగారు పతకం కైవసం చేసుకున్నారు.... ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండల పట్టణ కమిటీ ఆమెను ఘనంగా సన్మానించారు.. ఆర్యవైశ్య సంఘం మండల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ధారా వెంకటకృష్ణ, మండల పట్టణ కార్యదర్శులు కొల్లా రాంబాబు, జల్లా అవినాష్, కోశాధికారులు సముద్రాల మురళి కృష్ణ, చల్లా వెంకటరమణ మెంబర్షిప్ చైర్మన్ మిట్టపల్లి విజయకుమార్ కటకం శివకృష్ణ లు ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించారు.. అదేవిధంగా ఆర్యవైశ్య ప్రముఖులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగారు పతకం సాధించడం పట్ల ఎంతో గర్వంగా ఉందని, ఇలాంటి మరెన్నో పోటీల్లో



పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మరెన్నో పతకాలు సాధించి ఆర్య వైశ్యులకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాలని ఆయన ఆకాంక్షించారు.. .డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కొప్పురావూరి వెంకటేశ్వరరావు మిట్టపల్లి సత్యం బాబు, నూకల శ్రీనివాసరావు ( వాసు), గజ్జల కృష్ణమూర్తి వజినే పల్లి చక్రవర్తి నూకల ప్రసాద్ కొణతాలపల్లి సుబ్బారావు వనమా చిన్ని తదితరు పెద్దలు ఆమెకు అభినందనలు తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాని ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరాసూర్యమేజర్ న్యూస్ః–
ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు శాంతినగర్ నందు జై భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశంలో ప్రతి ఒక్కళ్ళ బతుకులు మార్చిన మహానుభావుడు, అంబేద్కర్ ఒక్కరి వాడే కాదు అందరివాడిగా చూడాలని ప్రతి వాడవాడను ప్రతి సెంటర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని అతని అడుగుజాడల్లో ముందుకు నడవాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే పదవి రావడానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అతను రాజ్యాంగం రాసింది పోయి ఉంటే మన జీవితం నా జీవితం ఎక్కడ ఉండేదో అని వారు వెల్లడించారు. ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి విద్యావంతులుగా మేధావులుగా ముందుకు పోవాలని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోని తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫీడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సూతకాని జైపాల్, శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, గరిదేపల్లి కిషోర్,కంకణాల అర్జున్ రావు, యామాల గోపాలరావు, బొంతు సమత, ధర్నా రాశేఖర్, మోదుగు లక్ష్మయ్య పమ్మిఅర్జున్ రావు పమ్మి రాజు పమ్మి దాసు కరిశ రమేష్ కుక్కల నాగభూషణం కాకటి నరసింహారావు సైదులు పింగళి చలపతి చాట్ల దానేలు పీడియాల నరేష్ మోదుగ కృష్ణ కాకాటి వినోద్ కుమార్ దేవరపల్లి కాంతారావు నల్లగట్ల సాయి, కొమ్ము విజయ్ పమ్మి కిషోర్ మోదుగు సురేష్ కరిశ వాసు, పమ్మి సతీష్, శాంతినగర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

**– ఆర్డీవో రాజేంద్ర గౌడ్**

**– దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**

**–పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు**

కల్లూరు, ఏప్రిల్ 14( సూర్య న్యూస్ )
పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని చిన్నతనంలో తాను అనుభవించిన అంటరానితనాన్ని గుర్తు చేశారు ప్రతి ఒక్కరికి విద్య గొప్పతనాన్ని అంబేద్కర్ తెలిపారని సమాజంలో పురుషులతో పాటు మహిళలు కూడా సమాన హక్కులు కల్పించేలా కృషి చేశారని ముఖ్యంగా ఓటు హక్కు దళితులు పొందటంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించాడని తెలిపారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై భీమ్ జై బాబు జై సన్నిధానం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి కల్లూరు మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు అంబేద్కర్ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పెన రాంబాబు యాస శ్రీకాంత్ బొల్లం ఉపేంద్ర గౌడ్ జంగం నరసింహారావు గుమ్మడిదల ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా నాగమణి ఆదేశాలతోమేజర్ గ్రామం పంచాయితీ కార్యాలయం లో పంచాయితీ పారిశుధ్య కార్మికులు, విద్యుత్ శాఖ సిబ్బంది ని సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఆర్డీఓ రాజేంద్ర గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్,ఈవో నంది శెట్టి నాగేశ్వరరావు పాల్గొని పరిశుద్ధ కార్మికులను విద్యుత్ సిబ్బందిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని,ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ రూపకర్త, ఈ శతాబ్దపు మహామేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఎంపీడీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీల వర్గల బతుకులు మార్చిన మహోన్నతుడని, రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగా పరంగా అన్ని వర్గాల వారికి భరోసా కలిపించిన మహనీయుడు కొనియాడారు. మార్కెట్ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి







మాట్లాడుతూ డాక్టర్ బీర్ అంబేద్కర్ ఒక్క వెనకబడిన తరగతి వారికే కాదు యావత్ దేశానికీ దిశా నిర్దేశకులుగా ఉన్నారని అయన రాసిన రాజ్యాంగం వల్లనే మహిళా హక్కులు సాదికరామౌతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ బీర్ అంబేద్కర్ కమిటీ, మానవ హక్కులు సంఘం,దళిత నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు,రిటైర్డ్ ఆర్ సి ఓ మేకతొట్టి పుల్లయ్య,బొక్కా వెంకటేశ్వర్లు,సంగెపు రామకృష్ణ,ఆదూరి కిరణ్,యంగల వెంకటేశ్వర్లు,నల్లగట్ల కోటేశ్వరరావు,ఖమ్మంపాటి బాబూరావు,ఖమ్మంపాటి వీరస్వామి, కెవి,భాస్కర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్ రావు,మండలం కాంగ్రెస్ నాయకులు వినుగు సత్యం బాబు, బాగం ప్రభాకర్ చౌదరి, పాపబత్తిని నగేష్, దామల రాజు, భైర్ల కాంతారావు,ఆళ్లకుంట నరసింహారావు,లి ంగనబోయిన పుల్లారావు, పెద్దబోయిన నరసింహారావు, తోట సుబ్బారావు,తమ్మిశెట్టి దుర్గారావు,పుల్లారావు, మండలం మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎస్సి, ఎస్టీ, బీసీ,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 15, ఏప్రిల్ 2025

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు





విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన లేళ్ల వెంకటరెడ్డి

## అంబేద్కర్ సేవలను కొనియాడిన దళిత నేత ఉద్యమకారుడు వేల్పుల

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – భారత రాజ్యాంగ రూపకర్త, దేశ ప్రజలకు స్వేచ్ఛను అందించిన ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ క్రాస్ రోడ్ అంబేద్కర్ సెంటర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దళిత నేత,తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు అధ్యక్షత వహించారు.అంబేద్కర్ జయంతి వేడుకలను ఉద్దేశించి వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14వ తేదీన భీం రావ్ రాంజీ అంబేద్కర్ జననం అంబేద్కర్ తల్లిదండ్రులు బీమా బాయ్,రాంజీ మాలోజీ సత్పాల్ లకు మధ్యప్రదేశ్ లోని బ్రిటీష్ సైనిక స్థావరం అయిన మౌ జన్మస్థలంలో తల్లిదండ్రులకు 14వ ఆఖరి సంతానంగా జన్మించాడని తెలిపారు.అంబేద్కర్ అంటరాని కులంలో (మహర్) జన్మించాడని,మొదట్లో ఈయనింటి పేరు అంబావాడేకర్ గా ఉండిందని,అంబావాడేకర్ ను తన ఉపాధ్యాయుడు అంబేద్కర్ గా మార్చారని తెలిపారు.అంబేద్కర్ తండ్రి బ్రిటీష్ సైన్యంలో సైనిక ఉద్యోగి కారణంతో మౌ నుండి బొంబాయికి మారిందని,అంబేద్కర్ తల్లిదండ్రుల సంరక్షణలో మంచి క్రమశిక్షణతో పెరిగారని అన్నారు.బాల్యం నుండే చురుకైన విద్యార్థి మేధావిగా పేరు గడించారన్నారు.అంబేద్కర్ 1907 నాటికి యల్ పి స్టోన్ పాఠశాలలో మెట్రిక్యులేషన్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యారని, నాటి సమయంలో అంటరానితనం భయంకర రీతిలో సాగుతూ దళితులు చదువుకునే వీలు లేని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.ఓ దళిత బిడ్డ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడు కావడం నాడు సంచలనంగా మారిందని,ఆ విషయాన్ని ఎవరూ హర్షించలేకపోయారని తెలిపారు.సంచలనంతో కూడిన ఆ విజయం భీంరావ్ రాంజీ అంబేద్కర్ ను సన్మానించిందన్నారు. అడుగడుగునా అంటరానితనం వెంటాడుతున్నా,అవమానాలు, అవహేళన ఎదుర్కొంటు మెట్రిక్యులేషన్ విద్యను అభ్యసించారని తెలిపారు.అంబేద్కర్ వివిధ విదేశాల్లో పేరు గడిచిన యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను కొనసాగించి స్వదేశానికి విచ్చేశారని తెలిపారు.అణగారిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేశారని,దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు అందించిన రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని,నేడు దేశ ప్రజలు ఎన్నికల్లో ఉపయోగించుకునే ఓటు హక్కును కల్పించిన ఘనత బిఆర్ అంబేద్కర్ దని అన్నారు.కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ దేశ ప్రజలకు సేవలు అందించారని,ప్రపంచంలో అత్యంత ఆదరణ కలిగిన మహనీయుడుగా అంబేద్కర్ నిలిచారన్నారు.అంబేద్కర్ ఆలోచన విధానాలను, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వేల్పుల నరసింహారావు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోదుగు సుగుణ రావు, వేపూరి నరసింహారావు, లేళ్ల గోపాలరెడ్డి, నర్వినేని పుల్లారావు, మోదుగు రామకృష్ణ, మాణికుమార్, పోతురాజు నాగరాజు, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, నాగేశ్వరావు, యల్లంకి చిన్న నాగేశ్వరావు, కొలిపాక వెంకటేశ్వర్లు, కొండేం జోగారావు, దుద్దుకూరి శ్రీనివాసరావు, నేలాల నరసింహారావు, సుదర్శనం,కోట కుమార్ బాబు,ముత్తినేని గోపి,అల్లాడి లింగారావు, మిరియాల కిరణ్ కుమార్, మంద సురేష్, దేవేందర్, బోడా బాబులాల్, భాస్కర్,సెల్వ రాజు, కాకటి నాగేష్, పురస్తపురపు శ్రీను, దేవరకొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం- తాళ్లూరు కృష్ణ.



ఇల్లందు టౌన్ సూర్య( మేజర్ న్యూస్)– సహనంతో పోరాడి, పేద ప్రజల సమానత్వ హక్కులను సాధించి రాజ్యాంగంలో లిఖించిన భారతదేశ ముద్దుబిడ్డ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సిఐటియు మండల కార్యదర్శి తాళ్లూరు కృష్ణ అన్నారు. సోమవారం బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మునిసిపల్ మస్టర్ అడ్డా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్లూరు కృష్ణ మాట్లాడుతూ ఆనాటి సాంఘిక సమాజంలో అంటారని వారిని మనుషులుగా చూడకుండా బానిసలుగా చూస్తూ వారి కుటుంబ సభ్యులను చదవనీయకుండా మంచినీళ్లను ముట్టుకోకుండా చెరువు నీళ్లను తాకకుండా చూశారని, చాందస మూర?వు బ్రాహ్మణవాదులు, అగ్రవర్ణాల వారు జమీందారులు భూస్వాములు పేదవారిని అనగారిన అంటరాని ప్రజలను ఘోరాతి ఘోరమైన అవమానాలు చేస్తూ కఠినమైన నిబంధనను విధిస్తూ సాటి మనుషులను హింసించారని ఆ విధానానికి అంటరాని కుటుంబాలు పుట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగడుగునా వాటిని ఎదిరించి సమానత్వ హక్కుల కోసం పోరాడి ఎన్నో అవమానాలను ఎన్నో ఇబ్బందులను తట్టుకొని ప్రపంచ భారత దేశ అగ్ర సేని నాయకుడుగా ఎదిగి రాజ్యాంగ నిర్మాతగా ప్రజలందరికీ సమాన హక్కులను సాధించి పెట్టిన గొప్ప యోధుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు బీసీఎం రోడ్డు లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలభారత ఎస్సి, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, సంఘం రాష్ట్ర నాయకులు కాల్వ దేవదాసు, సంఘ గౌరవ అధ్యక్షులు కాల్వ భాస్కర్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, సి పి ఓ, మైనార్టీ వెల్ఫేర్ ఈడి కొత్తూరు సంజీవరావు, సిఐ సతీష్ కుమార్, ఎస్ఐ సుమన్, టౌన్ ఎస్ఐ జీవన్, సంఘ నాయకులు, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిపిఎం



కార్యదర్శి దొడ్డ రవికుమార్, ఐద్వా కార్యదర్శి సత్య, కిలారు నాగేశ్వరరావు, స్పైరో రాష్ట్ర నాయకులు చిలకబత్తిన వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తిగా రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమిద్దాం.- సిపిఎం.




**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)–** రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడారు.అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం లో చట్ట సభలను ఉపయోగించుకొని అంబేద్కర్ చరిత్రనే కనుమరుగు చేయడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని తీసుకరావడానికి కుట్రలు చేస్తుందని ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ను కాపాడడానికి భారత ప్రతి పౌరుడు కృషి చేయాలనీ అన్నారు. సామాజిక అణచి వేతకు, కుల వివక్షత కు వ్యతిరేకంగా, మతోన్మాదం పై అంబేద్కర్ స్ఫూర్తి తో పోరాడాలన్నారు.ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సుల్తానా, సంధ్య, మరియా, నాగరాజు, మహమూద్, కాంతమ్మ, వెంకటమ్మ, వజ్జ, సురేష్, సంతోష, నీలారాణి, భవాని, కోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** –రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని సృష్టించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మండల బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం రాజ్యాంగాన్ని రచించి దేశం కోసం పోరాటాలు నిర్వహించిన మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్య వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ యస్ నియోజకవర్గ నాయకులు ధార యుగంధర్, సోయం వీరభద్రం, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బుడే, మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్,బలుసు గోపి, మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా,బెక్కం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో ఘనంగా డా.బి.ఆర్ .అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)–** సింగరేణి ఇల్లందు ఏరియాలోని జెకె కాలనీలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఏరియా జి.యం వి.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. విశిష్ట అతిధిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదిన పురస్కరించుకొని కేక్ ని కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిఎం కృష్ణయ్య మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనం లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడని, అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టారని, ఆయన దళితులపై అంటారానిత్తనాన్ని, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి మరియు రాజ్యంగ శిల్పి అని, వారు కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ(డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించరని, న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని అన్నారు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశరని, తరువాత భారత దేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని తెలిపారు. అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ ను స్మరిస్తూ నృత్యరూపకాలు మరియు వ్యాస రచన పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ,కోయగూడెం పి. ఓ. గోవిందా రావు, జె. కె. ఓ. సీ పి. ఓ. కృష్ణ మోహన్, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు, డీజియం. సివిల్ రవికుమార్,అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్, గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రాతినిధ్య సంఘం ఉపా అధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు,ఎస్టి లైసెన్ ఆఫీసర్ యు.బ్రహ్మం, ఎస్సీ లైసెన్ ఆఫీసర్ కే శ్రీనివాస్, బిసి లేజర్ ఆఫీసర్ జి నాగ శేషు, ఎస్టి ఏరియా ప్రెసిడెంట్ బి. ప్రభాకర్, ఎస్సీ–ఎస్టీ అసోసియేషన్ కమిటి సభ్యులు బి రామారావు, వి కిషన్, ,ఎల్.ఇర్య ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు




బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సిపి ఎం బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో బూర్గంపాడు పాండవుల బస్తీలో నిర్వహించా రు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆశయాలు సాధిద్దాం... సాధిద్దాం..అంటూ ని నాదాలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభకు బయ్యా రాము అధ్యక్షత వహించగా, సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు.మతోన్మాద శక్తులు రాజ్యాంగంపై దాడి చేసిన ప్రజానీకం చూస్తూ ఊరుకోరని ఆ యన తెలిపారు. భారతదేశంలో కుల వ్యవస్థ ఇంకా రూపు మారలేదని, విద్య ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఆయన అన్నారు. దళితుల జీవన విధానం వివక్ష దశా బ్దాల కింద ఎలా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె. అబిదా, కొమరాజు సత్యనారాయణ, సూర్య, బోయిన పుల్లయ్య ,ఉమా, లలిత, అబ్బులు, సాంబ, తదితరులు పాల్గొన్నారుసిఐటియు ఆధ్వర్యంలోబూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర గ్రామంలో సిఐటియు మండల కన్వీనర్ పాండ వుల రామనాథం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవా రం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాండ వుల రామనాథం మాట్లాడుతూ ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయు డవు తాడని, తెలిపిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా అందరు ముందుకు సాగాలని ఆయన అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాపాడుకుని రా జ్యాంగబద్ధంగా అందరం వాటిని స్వతంత్రించు కోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ,పంచాయతీ కార్మికులు బర్ల బాబు రావు, శెనగ అప్పారావు, పుట్టి రాజేష్, పొందు చిట్టిబాబు, పిల్లి లాలయ్య, వర్క చంటి, శనగా మల్లేష్, పెరుమళ్ల అజయ్, బొజ్జ ప్రసాద్, వ ర్మా కొండయ్య, శనగ రాంబాబు, పిల్లి ఆది ల క్ష్మి, ఏ రాధ తదితరులు పాల్గొన్నారు మహనీయుల జయంతి ఆధ్వర్యంలో అన్న దానం.మహనీయుల జయంతి మహోత్సవాలు మం డల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బూర్గంపా డులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళు లర్పించారు. బూర్గంపాడు తహశీల్దార్ కార్యా లయ ప్రాంగణంలో ఈ వేడుకలను ఘనంగా ని ర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ లో పలువురు ప్రముఖులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయం తి మహోత్సవాల నిర్వాహకులు కె.వి. రమణ, భూపల్లి నరసింహారావు,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ తోకల మోహన్ రావు, ఇరు గు ఈశ్వరరావు, కొమ్ము పాపయ్య, రాయల వెం కటేశ్వర్లు,కేసుపాక రాజేష్,సత్యనారాయణ, బర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ 5,6 దశలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు




పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– కేటిపిఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం . ప్రభాకర రావు ఆధ్వర్యంలో ఎంసిఆర్ హాల్ కేటిపిఎస్ 5స్టేజ్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ ప్రసంగిస్తూ. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాధారణ దళిత కుటుంబంలో జన్మించి కులవివక్షను , అంటరాని తనాన్ని భరించి....ఎన్నో కష్టాలను ఎదుర్కొని అత్యున్నత స్థాయికి ఎదిగారన్నారు. కుల నిర్మూలన, అంటరానితనం, అవిద్య మొదలగు సామాజిక రుగ్మతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని, ఎంతో ముందు చూపుతో భారత రాజ్యాంగాన్ని రూప కల్పన చేసిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే గాక సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారికి మన వంతు సాయం అందించాలని, అదే మనం అంబేద్కర్కి ఇచ్చే ఘన నివాళి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ఈలు శ్రీనివాస్, ఎస్ సునీల్, ఏ.రాందాస్, వెంకటేశ్వర్లు, ఇంచార్జి డిప్యూటీ సిసిఏ . జెర్జ్ , ఎస్ పిఎఫ్ ఆర్ఐ డి . కిరణ్. వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే బడుగు బలహీన వర్గాలకు శ్రీరామరక్ష

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్వాల నాయకత్వంలో అంబేద్కర్ కు నివాళు లర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలే ప్రజలందరికీ శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కొత్వాల అన్నారు.

# భూభారతి తో గ్రామాల్లో రెవిన్యూ సేవల పునరుద్ధరణ

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– భూభారతీ ఏర్పాటుతో గ్రామాల్లో రెవిన్యూ సేవల పునరుద్ధరణ జరుగుతున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం రైతు వేదిక వద్ద భూభారతి పోర్టల్ ప్రారంభం కార్యక్రమాన్ని లైవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయం ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వంలో ధరణి వలన భూ వ్యవస్థ చిన్నాభిన్నమైందని దాన్ని ప్రక్షాళన పరిణామమే భూభారతి పోర్టల్ ఏర్పాటు అని అన్నారు. వ్యవస్థకు రూపకల్పన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి శంభో శంకర్,ఏ ఏ ఓ లు వై.సత్యం ఎం.సుజాత, ఎన్ అనురిక, జి.నరేష్, సొసైటీ డైరెక్టర్ చౌగని పాపారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి మాలోతు నంద నాయక్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, గంధం నరసింహారావు, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, బండి అంబేద్కర్ కలకొండ నరసింహారావు, బ్రహ్మచారి, అజ్మీర రమేష్, బండి నాగరాజు, గోదాకృష్ణ, దేరంగుల చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దాం

అంబేద్కర్ విగ్రహానికి అఖిలపక్షం నాయకుల నివాళి



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం అఖిలపక్షం నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశ అనంతరం చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి అఖిలపక్షం నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన గొప్ప యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి విద్యావేత్తగా అభ్యర్థి అంబేద్కర్ పేరు గడించారని, ఇతర విదేశాల్లో తాను విలాసవంతమైన జీవితం గడిపే అవకాశం ఉన్నా అంబేద్కర్ తన జీవితం సంపద గురించి ఆలోచించలేదని తెలిపారు.అతి తక్కువ సమయంలో భారతదేశానికి దిక్సూచి గా నిలిచిన రాజ్యాంగాన్ని రచించారని, తద్వారా భారతీయుల అభ్యున్నతికి రాజ్యాంగంలోని అంశాలు ఉపయోగపడ్డాయన్నారు. అంబేద్కర్ లక్ష్యాలను ప్రతి ఒక్కరు అందుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి వల్లొజు రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె నాగులు మీరా, కాంగ్రెస్ జిల్లా నాయకులు దొండపాటి వాసు, సిపిఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి మండల కార్యదర్శి బానోత్ దర్మ, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ మండల నాయకులు ఎస్కె చాంద్ పాషా, మాల మహానాడు జిల్లా నాయకులు బడుగు వీరస్వామి, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి దెబ్బందుల సాయికుమార్, సిపిఎం మండల నాయకులు బానోత్ ఈశ్వర్, గార్లపాటి వెంకటి, భానోత్ మధు, జల్లిక రాధాకృష్ణ, రాచకొండ కోటేశ్వరరావు, గడిదేసి కనక రత్నం, బోడ అబిమిత్ర, సతీష్, బొల్లి లక్ష్మయ్య సిపిఎం సిపిఐ టిఆర్ఎస్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఇంజనీరింగ్ శాఖ పాల్వంచలో ఘనంగా 134 వ అంబేద్కర్ జయంతి వేడుకలు



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – అంబేద్కర్ జయంతి వేడుకలను ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మధుకర్ జ్యోతి ప్రజ్వలన తో పాటు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమములో సహాయ ఇంజనీర్ శ్రీకాంత్ తో పాటు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకోని విద్యార్థులు ఇప్పటి నుండి శ్రమిస్తే ఉన్నత పదవుల తో పాటు సమాజములో మంచి గౌరవము లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రములో పాల్గొన్న విద్యార్థులకు జనరల్ నాలెడ్జి పుస్తకాలు అందించినందుకు గాను పాఠశాల విద్యార్థులు. మధుకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహనీయుడు బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎంఆర్ పిఎస్ నాయకులు జేమ్స్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని మందలపల్లి గ్రామం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తిరువీధుల జేమ్స్ సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా సమాజంలో సామాజిక మానవత్వానికి పాటుబడిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగాన్ని, బడుగుల ఆశయ సాధన ప్రభుత్వాలు యధావిధిగా నిర్వర్తించి ఉంటే బలహీనవర్గాలు దేశంలో ఉండరని ఆయన అన్నారు. ఎవరి ఇష్టానుసారంగా వారు రాజ్యాంగాన్ని వారికి అనుకూలంగా మార్చుకొని పేదల హక్కులను కాలరాస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మహనుభావులు చూపించిన బాటలో ప్రభుత్వాలు అనుసరిస్తే నిజమైన పేదరిక నిర్మూలన జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తిరువేధుల జేమ్స్ అభిప్రాయపడ్డారు. నివాళులర్పించిన వారిలో ఆయన వెంట పాస్టర్ దేవయ్య ఉన్నారు.

## అందరికీ ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).** దేశం గర్వించదగ్గ అందరికీ ఆదర్శప్రాయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఇల్లందు మున్సిఫ్ మేజిస్ట్రేట్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. స్థానిక కోర్ట్ ఏరియా లో గల బీసీ బాలుర వసతి గృహం సోమవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 134 వ జయంతిని పునస్కరించుకొని ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు సభను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని సమాజంలో అన్ని వర్గాల హక్కుల, స్వేచ్ఛ, సమైక్యత కోసం వారు కృషి చేశారని, అట్టడుగు వర్గాల, అభ్యున్నతికి తోడ్పాటు అందించారని అంతేకాకుండా పేదల జీవితాల్లో వెలుగు నింపాలని పరితపించిన మహోన్నత వ్యక్తి అని ఆమె కొనియాడారు. మనమందరం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, ముఖ్యంగా విద్యార్థులు అంబేద్కర్ జీవిత చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేయడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి తొ పాటు ఇల్లందు కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, హాస్టల్ వార్డెన్ కే. రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల అనిచివేతలు లేని ఆత్మగౌరవ సమాజ విప్లవకారుడు బిఆర్ అంబేద్కర్

### ఎండి రాసుద్దీన్ తోడేటి నాగేశ్వరరావు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కుల అనుచివేతలు కుల దురహంకార పీడనలు లేని ఆత్మ గౌరవ సమాజం కోసం పోరాడిన సాంఘిక విప్లవకారుడు బిఆర్ అంబేద్కర్ అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి ఎం డి రాసుద్దీన్, డివిజన్ నాయకులు తోడేటి నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు బస్టాండ్ వద్ద అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న, ప్రపంచ జ్ఞాని, భారత రాజ్యాంగ రచయిత అని అన్నారు.1891 ఏప్రిల్ 14న మహరాష్ట్ర రత్నగిరి జిల్లాలో జన్మించిన డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ చిన్నతనం నుండే అనేక కష్టాలు పడి ఈ దేశంలో అంటరానితనం ,మహిళా హక్కులు, సమాన హక్కులు, కుల నిర్మూలన, అంటరానితనం నిర్మూలనకు అనేక పోరాటాలు చేసిన మేధావి అని అన్నారు.ఇప్పుడున్న పాలకులు రాజ్యాంగాన్ని మార్చి కొత్త రాజ్యాంగం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారన ఇది సరైన పద్ధతి కాదని వారన్నారు.డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పూర్తిగా అమలు అయితే ఈ దేశంలో నిరుద్యోగం ఉండదని,కుల అసమానతలు ఉండవని వివరించారు.ఈ కార్యక్రమంలో తొగర సామేల్,గుల్ల సదయ్య,టి.లాలు, రామిశెట్టి నరసింహారావు, మండల వెంకన్న, మహేందర్,రాసాల లింగయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జెట్టి, నందిగాం, వారి వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల కేంద్రంలోని సోమవారం జరిగిన వివాహ వేడుకలలో మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ముందుగా జెట్టి బాబురావు కుమారి దంపతుల పెద్ద కుమారుడు జెట్టి వెంకటేశ్వరరావు సోదరుడు శ్రీనివాస్ వివాహ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ పరిసరాలలో జరిగిన నందిగాం పాండు రంగాచారి అరుణ కుమారి దంపతుల కుమార్తె, శ్రీరామ్ చారి సోదరి వర్షిణి దంపతుల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు అక్షతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఆశీర్వదించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్,పాకనాటి శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ జిన్నా, బేతిని నాగేశ్వరరావు, కవులూరి మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి

### పాల్గొన్న జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ప్రధాన రహదారిపై పురుషులు, మహిళలు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత,రచయిత,గాయకుడు సిద్దెల రవి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని, అంబేద్కర్ గొప్ప ఆర్థిక,న్యాయవేత్తగా పేరు గడిచారని, సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగించేందుకు అంబేద్కర్ విప్లవాత్మక పోరాటం నిర్వహించారని తెలిపారు.ఆయన అందించిన స్వేచ్ఛ వాయువులనే నేడు మనం అనుభవిస్తున్నా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు దిబ్బెందుల సాయికుమార్,తంబర్ల పుల్లారావు, సముద్రాల పవన్, ఇసనపల్లి నాగరాజు,దామోదర్,దిబ్బెందుల కిరణ్, కాకాటీ కృష్ణ, చెంగల నరసింహారావు, నీలాల కిషింద్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా అధికారులు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతివేడుకలకు మారపాక రమేష్ కన్వీనర్ గా వ్యవహరించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొని మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కుల లేని సమాజంలో హక్కులు కల్పించిన మహత్ముడని, ఆయన దారి అనుసరించాలంటే బిడ్డల చదువు కోసం పోరాడాలన్నారు. మనందరం సమానత్వంతో,గౌరవంగా బ్రతకడానికి ఆయన రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారు.ప్రతి పౌరుడు ఆయన స్ఫూర్తిని తీసుకుని ముందుకు సాగాలి,"అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్ పి బి. రోహిత్ రాజు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఎస్సి కార్పొరేషన్ దేవలప్మెంట్ ఆఫీసర్ అనసూయ మాట్లాడారు. అదేవిధంగా రాష్ట్ర మాల మహానాడు సెక్రెటరీ జనరల్ ఎస్ . మధుసూదన్ రావు (చిన్ని) రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సబ్బారావు నాగేందర్ (బుస్సి ), జిల్లా కార్యదర్శి దారా లక్ష్మి,జిల్లా కార్యదర్శి జల్లా రాజేష్ పట్టణ కార్యదర్శి మేరుగు చిం టు మంచినీళ్ళు విజయ్ వినయ్ జినుగు చిన్న కూరపాటి భూపతి తదితరులు బస్తీ వాసు లు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రూపులుగా విడిపోయి అంబేద్కర్ జయంతి నిర్వహించిన బహుజనులు





### మాదిగ వర్సెస్ మాల అన్న విధంగా వేడుకలు

### ఒకరు సభ నిర్వహించగా మరొకరు బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఇదిలా ఉండగా ఎస్సీ వర్గీకరణ బిల్లు బహుజనులలో నిప్పు రాజేసింది. అది కాస్త ఆదివారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల సాక్షిగా బహిర్గతం అయింది. అంబేద్కర్ జయంతి ప్రతి సంవత్సరం అంబేద్కర్ విగ్రహం వద్ద అన్ని కులస్తులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొని జయంతి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇటీవల ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడంతో అప్పటి వరకు అన్నదమ్ముల కలిసి ఉన్న బహుజనులు ఒక్కసారిగా కులాలవారీగా విడిపోయారు. అందులో భాగంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు అంబేద్కర్ విగ్రహం వద్ద సభను ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ కేక్ కట్ చేసి అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక మాల సామాజిక వర్గానికి చెందినవారు అంబేద్కర్ భారీ చిత్రపటాన్ని ట్రాక్టర్ పై ఉంచి ఊరేగించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో ఒక్కసారిగా రోడ్డు వర్గాలుగా విడిపోయిన బహుజనులను చూసి ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు, అవక్కయ్యారు. అన్నదమ్ముల ఉన్న వీరిలో ఎస్సీ వర్గీకరణ చిచ్చుపెట్టిందంటూ పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. రెండు వర్గాలుగా విడిపోయి అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్న నేపథ్యంలో ప్రధాన సెంటర్ లో ఒక్కసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇరువురు శాంతియుతంగా అంబేద్కర్ జయంతి నిర్వహించుకొని అక్కడి నుంచి వెళ్లిపోవడంతో అందరూ ఊపిరి పీలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సీపీఎం, సిపిఐ, బి.ఎస్.పి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పార్టీలకు చెందిన నాయకులు, బంజారా సోదరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముక్తార్ పాషా స్థూపావిష్కరణ బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** ముక్తార్ పాషా స్థూపావిష్కరణ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే ఉమర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలం పరిధిలోని బాల్యతండా గ్రామంలో ఇస్లావత్ ధన్య అధ్యక్షతన పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉమర్ మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాటాలకు ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ విద్యార్థి సంఘము, నుండి ముక్తార్ పాషా అనేక పోరాటాలు చేశారన్నారు. విప్లవ ఉద్యమంలో విప్లవకారుల ఐక్యత కోసం చర్చల కోసం అని వెళ్లి కరోనాతో చనిపోవడం జరిగిందన్నారు. ఆయన స్థూపాన్ని కొత్తపేట ప్రాంతంలో కార్మికులు, కర్షకులు, విప్లవ అభిమానులు, విరాళాలు సేకరించి స్థూపం ఏర్పాటు చేశారని ఆ స్థూపావిష్కరణ ఈ నెల 15వ తేదీన కొత్తపేట గ్రామంలో జరుగుతుందని అలాగే బయ్యారం గ్రామంలో భారీ సభ ఉంటుందన్నారు. ఈ సభను ప్రజలు ప్రజాస్వామికవాదులు విప్లవకారులు విద్యార్థులు మేధావులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ వెంకన్న, శంకర్, వసరం రమేష్, సామ్య, నాగేష్, భూక్య రాములు, ఇస్లావత్ అవసరం, లక్ష్మి, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు

### కేవీపీఎస్, టిఏజిఎస్




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు అంబేద్కర్ చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు.అనంతరం పోటీలలో పాల్గొన్న వారికీ మొదటి,ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్, కొడెం బోస్ లు మాట్లాడుతు ప్రతి విద్యార్థి ఒక అంబేద్కర్ కావాలని చదువుతో పాటు సామాజిక అణచివేతాలకు, కుల వివక్షత కు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. అంబేద్కర్ కృషి వలనే విద్యార్థులకు విద్య, రిజర్వేషన్ లు వచ్చాయని అటువంటి విద్యను దూరం చేయడానికి, రిజర్వేషన్లను తీసివేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందాని అన్నారు. విద్య కాషాయకరనతో అంబేద్కర్ కళలను కనుమరుగు చేస్తున్నారని ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందాలని చివరి వరకు అంబేద్కర్ కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో రుత్విక్, కళ్యాణ్, వర్షిత్, నరేష్, రవి, చందులాల్, గోపి, వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం చేరుకున్న తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర

### 1969 తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు పర్యటన

### జనరల్ సెక్రెటరీ కేజిఎన్ మాథ్యూస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు చేపట్టిన తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర ఆదివారం రాత్రి కొత్తగూడెం చేరుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ కేజిఎస్ మాథ్యూస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు తెలంగాణలోని అన్ని జిల్లాలోని చైతన్య యాత్రలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన వచ్చిన డాక్టర్ చీమ శ్రీనివాసరావును ఘనంగా స్వాగతం పలికి, బొకేలు, శాలువాలతో సన్మానించారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమకారులతో చీమ శ్రీనివాసరావు పూలమాలను వేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్చి 23న చైతన్య యాత్ర ప్రారంభించి తెలంగాణలోని అన్ని జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారుల కలుస్తూ చైతన్య యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఏప్రిల్ 21న సికింద్రాబాద్ లో ఉద్యమకారుల ప్లీసరీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే జూన్ 2న అన్ని జిల్లాల కలెక్టరేట్ ముందు ఉద్యమకారులు ధర్నా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వీరస్వామి, డి నాగయ్య, ఎండి గౌస్, పి రామచందర్, కొమరయ్య. ఏ రాజయ్య, దామర కొండ మల్లయ్య, సిహెచ్ కృష్ణార్జున రావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## 6వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)–** భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ యచ్.అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా సరియైన రాజ్యాంగం లేని తరుణంలో అంబేద్కర్ కృషి వలన మనకు దృఢమైన రాజ్యాంగం ను అందించడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ ఆర్.ఐ లు ,ఆర్. ఎస్.లు,బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఈడబ్ల్యుసిఏ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**లక్ష్మి దేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని పాలకేంద్రం దగ్గర కొమరంభీం హాల్‌లో ఏఈ డబ్ల్యుసిఏ భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ . అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు పోలేబోయిన. వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి, పెండెకట్ల. రామనాథం,తోలెం. వెంకటేశ్వర్లు, మలకం. స్వామి, జేజ్జర. లింగేశ్వరావు, కుంజా. బిక్షమయ్య, పడిగా. రామకృష్ణ, పూనెం. సమ్మయ్య, ఈసాల. రాంబాబు, ధనసరి.మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా బి ఆర్ అంబేద్కర్ జయంతి



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో అంబేద్కర్ జయంతి సందర్భంగాభారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థికవేత్త ,రాజకీయ నేత, సంఘసంస్కర్త ,అధ్యాపకుడు, డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గ్రంథ పాలకురాలు జి మణి మృదుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ రక్షణ వేదిక నాయకులు మల్లెల రామనాథం అంబేద్కర్ జీవితం విశేషాలు గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలోభారత రాజ్యాంగ రక్షణ వేదిక నాయకులుమల్లెల రామనాథం, కురుమెల్ల శంకర్, కొప్పుల రమేష్, నల్లపు అఖిల్, నాగదుర్గ,విద్యార్థిని, విద్యార్థులు పాఠకులు, పాల్గొన్నారు.

## పొడియం దినేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి పైడి



**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని సీతారాంపురం పంచాయతీ ధర్మ నగర్ కు చెందిన పొడియం దినేష్ ఇటీవల కాలంలో ప్రమాదంలో మృతి చెందారు. ఈ క్రమంలో పొడియం దినేష్ కుటుంబాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహచరులు దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సోమవారం పరామర్శించారు.దినేష్ కు నలుగురు చిన్నారులు ఉన్నారని తెలుసుకొని భావోద్వేగానికి లోనైనా పైడి రూ 10వేలు, 50 కిలోల బియ్యం అందజేసి స్థానిక నాయకులు ఆ కుటుంబానికి అండగా ఉండవలసిందిగా తెలిపారు.ఈ కార్యక్రమం లో కూజా రవి, మహిళా మండల అధ్యక్షురాలు, పాత్రకేయ మిత్రులు ఉదయ్ కుమార్ , గుంట్రు కృష్ణ యాదవ్(కిట్టు), తాటి ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** భారతరత్న, నవభారతరాజ్యాంగనిర్మాత, ఎస్సి ఎస్టి, బిసి మైనారిటీల హక్కుల ప్రదాత బాబా సాహెబ్ డాక్టర్ .బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా (అంబేద్కర్ సెంటర్) పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని వారి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి వేడుకలు జరుపుకున్నారు. కొత్తగూడెం పి ఏ సి ఎస్ ఉపాధ్యక్షులు కు కూచిపూడి.జగన్, పూణె%శ%. శ్రీనివాస్, ఎండీ. గౌస్ పాషా, కృష్ణ, సూరిబాబు, గుర్రం.నరేష్, కొమరం భీం యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని సులానగర్, టేకులపల్లి ప్రభుత్వ ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్134వ జయంతి సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు సోమవారం అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ , సబ్ ఇన్స్పెక్టర్ ఎ. రాజేందర్ , ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, మంగీలాల్, సర్దార్,కాలే ప్రసాద్, భద్రు,అజ్మీరా శివ, రాసమళ్ళ నరసయ్య,బొడ్డు అశోక్,ఉండేటి బసవయ్య, ఉదయ్, కొప్పుల సురేష్, లక్ష్మీప్రసాద్, యిర్మీయా, చందర్ సింగ్, బానోత్ రవి, ఈశ్వర్,, సుధీప్,గోల్యా తండ గ్రామపంచాయతీ లో సేవలాల్ దేవాలయ ఆవరణలో విగ్రహానికి ఇస్లావత్ నామానాయక్ నివాళులర్పించారు. కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆవరణలో ప్రాజెక్టు అధికారి గోవిందరావు, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల. వరప్రసాద్ తదితరులు నివాళులర్పించారు.

# ఇందిరమ్మకు నివాళులు అర్పించిన పైడి

**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ములకలపల్లి గ్రామంలో జరిగిన పుష్పాల చంద్రరావు, పోలీస్ ఎస్ఐ పుష్పాల రామారావు తల్లి పుష్పాలా ఇందిరమ్మ సంవత్సరి కంలో దమ్మపేట మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు పాల్గొని



చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎనిగంటి రాము , నందమూరి మురళి, గుంట్రు కృష్ణ యాదవ్(కిట్టు) , తాటి ప్రవీణ్ , బిక్కుమల్లా సుధాకర్,రాంబాబు, నివాళులు అర్పించారు.

# సొసైటి కార్యాలయం ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



### నివాళులర్పించిన మండే

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధి లోని హౌసింగ్ బోర్డు లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం లో భారత రత్న డాక్టర్ బీయార్ అంబేడ్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడతూ బావితరాలకు భారతరత్న, రాజ్యంగ నిర్మాత డాక్టర్ బియార్ అంబేడ్కర్ గోప్పతనం గూరించి తెలియాజేయాల న్నారు. నేటి తరం వారు అంబేడ్కర్ ఆశయాలను ఆలోచనలను అనుసరించాలని, రైతులందరికి డాక్టర్ అంబేడ్కర్ జయంతి శూభాక్షాంకలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు బండి అమృత రావు, పోటు వెంకటేశ్వర రావు, సుజాతనగర్ మండల కాంగ్రేస్ అధ్యక్షులు చింతల పూడి రాజేశేఖర్, రైతుల్ మడిపల్లి శ్రీనివాస్, ధర్మరాజుల శ్రీహరి, కోమారి రవీంధర్, సంఘ సిబ్బంది రైతుల్ పాల్గోన్నారు.

# ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలి

### తుడుందెబ్బ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల

### చలో ఇల్లందు మహాసభకు మద్దతు ప్రకటించిన మండల జేపీసీ



**కరక గూడెం సూర్య (మేజర్ న్యూస్)-** మండలం మండల కేంద్రం లో ఛలో ఇల్లందు కరపత్రాలు ను కరక గూడెం తుడుం దెబ్బ మండల అధ్యక్షులు, పోలేబోయిన ప్రేమ్ కుమార్ సోమవారం విడుదల చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 17న ఇల్లందు లో జరిగే ఆదివాసీ బహిరంగ సభ కు ఆదివాసీ నాయకులు, పెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని మహా బహిరంగ సభ ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. అలాగే తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు, సుతారి నాగేష్, మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేయటం లో తుడుం దెబ్బ ఎప్పుడు కూడా ముందే ఉంటుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి కలం సంపత్, పోలేబోయినా కార్తీక్, రేగా కిరణ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు





### ప్రపంచ దేశాలకే తలమాణికం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం.



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు కరకపల్లి సుధాకర్, పరమ ప్రభాకర్ అలాగే హరిజనవాడలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కండె రాంబాబు, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ సంఘమిత్ర, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామ నరసయ్య, మర్కోడు పంచాయతీలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దొడ్డి రాము, రాయపాడు గ్రామంలో మాజీ ఎంపిటిసి పెండకట్ల పాపారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి పాలాభిషేకాలు నిర్వహించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ వేడుకలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామ్ నరసయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత కుటుంబంలో జన్మించి అప్పుడున్న పరిస్థితులను విభక్షను అవమానాలను అధిగమించి అనేక కష్టాలతో ఉన్నత విద్యాలభ్యసించాడన్నారు. సమాజంలో సమ సమాజ నిర్మాణానికి పాటుపడుతూ కుల రహిత సమాజ స్థాపన కోసం రాజ్యాంగాన్ని రచించాడని ఆ రాజ్యాంగాన్ని అనుసరిస్తూనే ప్రస్తుత సమాజం నడుస్తుందన్నారు. విద్య ఉపాధి తదితర ఫలాలు ప్రజలు పొందుతున్నారంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ఆధారంగానే గుర్తు చేశారు. అలాంటి బిఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి మాత్రమే చెందిన వాడు కాదని బలుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సమన్యాయం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ను అనుసరిస్తూ అనేక రిజర్వేషన్లు సామాన్యులకుం దక్కుతున్నాయంటే కేవలం అంబేద్కర్ వల్లనే అన్నారు.

### అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్పించారు

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కండె రాంబాబు

బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్పించి భవిష్యత్ తరాలకు అంబేద్కర్ జీవన విధానం సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషిని మీద బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ద్వారా అందించిన ఫలాలను తెలిసేలాగా భవిష్యత్ తరాలు ఆయన ఆశయాలను సాధించేలాగా పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అతహర్ కో ప్రచార కమిటీ కన్వీనర్ వాసం శ్రీకాంత్ పరమ స్వామి దాస్ పరమ శ్రీను గాడుదల బాబు పరమ ప్రభుదాస్ గాడుదల ప్రసాద్ దాసు ఆనందం మరిపెద్ది కిషోర్ కండె రాంబాబు లకమళ్ళ జ్ఞానానందం శేఖర్ నిట్ట చిరంజీవి ప్రవీణ్ నిట్ట నవీన్ నిట్ట ప్రతాప్ మెరుగు సురేష్ , కండె రామ్మూర్తి ఎల్లబోయిన ఉప్పలయ్య, యాసారపు కృష్ణ .కండే వెంకటేశ్వర్లు మండల సీనియర్ నాయకులు కండేచిన్న చారి మండల సీనియర్ నాయకుడు కండేచిన్న రామ్మూర్తి గ్రామ కమిటీ అధ్యక్షుడు కండె మోహన్ రావు యూత్ కమిటీ అధ్యక్షుడు కండె మహేష్ బొమ్మెర బాబురావు కండె పెదచారి కుంపటి శ్రీను కండె శివాజీ కండె రమేష్ కండెవంశి కండె సందీప్ కీసర కిరణ్ కండె కన్నయ్య కండె బక్కయ్య జీవన్ కుమార్ ముత్యాలు కండె చిట్టి కండె నీలమ్మ బొమ్మెర బన్నీ బొమ్మెర సంజయ్ కండె అరవింద్ కుమార్ కండే ప్రేమ్ కుమార్ ఎమ్మార్పీఎస్ మండలం కోశాధికారి ఇందుకుమార్. బొమ్మెర నరసింహారావు. దొడ్డి చరణ్. బొమ్మెర అనిల్. కీసరి బన్ను. బోయిల ఎంకన్న. బొమ్మెర సమ్మయ్య. కీసరి శివ. కంచర్ల రాజేష్. కీసరి సమ్మయ్య. బొమ్మెర సతీష్. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలో ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, విద్యార్థి విభాగం భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, రాష్ట్ర నాయకులు జాడి నాగరాజ్ అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్క జాతికి కులమత, లింగ, వర్గ భేదం లేకుండా ఈ భూమిపైన నివసించేటువంటి ప్రతి సజీవ, నిర్జీవ రాశులకు సమాన హక్కులు కల్పించి అన్ని సబండ వర్గాల ప్రజలకు వారి హక్కుల కోసం వివిధ స్థాయిలో వారి హక్కులు పరిరక్షించటం కోసం రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి ముఖ్య నాయకుడన్నారు. రాజనీతి అజ్ఞుడు,విశ్వ మేధావి,ప్రపంచ జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్కరి సొత్తు కాదని అయన అందరివాడని వారు రాసిన రాజ్యాంగం ద్వారా నేడు వివిధ రకాల కులాల వారు ప్రతిఫలం, రక్షణ పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, రాష్ట్ర నాయకులు జాడి నాగరాజ్, రామటెంకి పూర్ణ చంద్రశేఖర్, గోగు వెంకటేశ్వర్లు, రామటెంకి హనుమంతరావు, జాడి సంజీవ, గాంధర్ల సతీష్, జాడి రామనాథం, గోగు సాంబశివరావు, రామటెంకి ఎంకన్న, దళిత సంఘాలు గిరిజన సంఘాలు పార్టీ నాయకులు అందరు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన సేవాలాల్ బంజారా సంఘం



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ ఏరియా లోని అంబేద్కర్ విగ్రహానికి సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునవత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ అడుగు బలహీన వర్గాల, పేదవాళ్ల కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత దేశంలో ప్రజాస్వామ్యం, హక్కులు కల్పించింద ని డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం నాయకులు లౌడియా సత్యనారాయణ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరీష్ నాయక్ జిల్లా కార్యదర్శి నాగరాజు నాయక్ రాష్ట్ర నాయకులు విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

### అంబేద్కర్ అందరివాడు

### మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్ )-** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని పదో వార్డు లోని అంబేద్కర్ చమన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు సావటి స్వామి లు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిన్నతనంలో అనుభవించిన అంటరానితనాన్ని నిర్మూలించడం కోసం ఆయన పడ్డ కష్టమే భారత రాజ్యాంగం అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా కుల ,మత ,వర్గ, వైశాల్యాలు లేని సమాజం కోసం మానవులందరికీ సమాన హక్కులు కల్పించి, అందరికీ విద్యను అందించడం ద్వారానే అంటరానితనం నిర్మూలన జరుగు తున్నదని భావించిన గొప్ప దార్శనికుడని వారు కొనియాడారు. అంబేద్కర్ ఏ ఒక్క కులానికో ,ఏ ఒక్క మతానికో చెందిన వాడు కాదని ,అంబేద్కర్ అందరివాడని వారు పేర్కొన్నారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని, భారత రాజ్యాంగం యొక్క ఔనత్యాన్ని కాపాడుతామని ,భారత రాజ్యాంగ మూలాలను దెబ్బతీసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఐక్యమత్యంతో అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గంటాడి కోటేశ్వరరావు, బయన ఈశ్వరయ్య ,శాఖ కార్యదర్శులు సూరి మేని జనార్ధన్ ,రావుల దాసు, ఎస్కే జలీల్, సత్యనారాయణ (కొండ) ఆర్ఎంపీ డాక్టర్ సబ్బాని సతీష్, మహిళలు మార్తమ్మ టీచర్ ఎన్ సరోజ, నాయకులు అజరయ్య ,కాంపల్లి దుర్గయ్య ,బానోత్ చందర్, సూరిమేని రామారావు ,తోగరు నరేందర్ ,సబ్బని పాపారావు ,బానోత్ శ్రీను, ఉప్పతల శ్రీను, గుంజ వెంకన్న ,గోపి, సలీం, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరగని పోరాటం చేసిన గొప్ప నేత అంబేద్కర్

### ఐవైసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్న్యూస్) -** భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆరాధ్య దైవం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు చీకటి కార్తీక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేతగా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ శ్రేణులు గులాం మతిన్, కసనబోయిన రాము, తాటి పవన్, కుంచం వెంకటేష్, అంతడుపుల శివకుమార్, మహేష్, వాంకుడోత్ శ్రీకాంత్, జై సూర్య, ప్రణయ్, సాయి, జీడి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం కార్మికులంతా ఐక్యంగా కదలాలి





### సిఐటియూ జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి పిలుపు

### సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

**కొత్తగూడెం టౌన్ సూర్య(మేజర్ న్యూస్) -** కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాలలో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభ లలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి మాట్లాడుతూ కార్మికులు సామాజిక న్యాయం కోసం, కనీస వేతనాలు అమలు కోసం, అమరవీరుల ఆశించిన లక్ష్యాల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అందరూ సమానంగా ఉండాలని సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి కార్మికుడు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. భారతదేశం మతోన్మాద కబంధ హస్తాల్లో పూరకపోయిందని కార్మిక హక్కులు కాలరాసే స్థితిలో కేంద్ర బిజెపి ప్రభుత్వముందని , బీజేపీ కి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారా. సామాజిక వివక్షత రూపాలను రూపుమాపి నూతన సమాజం కోసం సామాజిక న్యాయం సాధించినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ప్రతి కార్మికుడు హక్కుల కోసం ఉద్యమించాలని పని ప్రాంతాల్లో కుల వివక్షత వ్యతిరేకంగా సామాజిక వివక్షతపై నడుం బిగించాలని ఆయన అన్నారు . కార్మిక వర్గం సామాజిక అణిచివేతకు గురవుతుందని శ్రమదోచుకుంటున్న పాలక వర్గానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అంబేద్కర్ కలలుగన్న కుల నిర్మూలన సమాజం కావాలంటే కార్మికులు కర్షకులు ఐక్యంగా కార్పొరేట్ మతోన్మాద శక్తులపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, అంబాలదుర్గమ్మ, సిఐటియు నాయకులు కత్తి నరసింహారావు, సైదులు, నరేష్, ప్రదీప్, నాగరాజు, పద్మ, అనిల్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని కంభంపాటి ప్రభు షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా మండల అయ్యప్ప స్వాముల భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త బృందం తో పాటు గ్రామస్తులు పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

# అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్ )-** అహలే సున్నత్వల్ జామాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ కరీం ఖాద్రీ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఏఎస్.జే ఛైర్మన్ ఎంఎ రజాక్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే దేశంలో ప్రజలందరికీ సమానత్వం వచ్చిందని, నేడు దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా మైనార్టీలను ఈ దేశంలో రెండవ శ్రేణి పౌరులుగా చూపించే కుట్రలో భాగంగానే వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యాంగానికి విరుద్ధంగా సవరించిందని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం చట్టలను చేస్తుందని మండిపడ్డారు. బాబా సాహెబ్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైన సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ హుస్సేన్ ఖాన్, జిల్లా ట్రేజరర్ సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, సెక్రటరీ జనరల్ మహమ్మద్ అలీం ఉద్దీన్, యూత్ వింగ్ అధ్యక్షుడు షేక్ నయీమ్, మహమ్మద్ ఉస్మాన్, అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్చరీ అసోసియేషన్ సభ్యులుగా పుట్ట శంకరయ్య



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఐ) దేశంలో ఆర్చరీ అభివృద్ధి కోసం ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా తెలంగాణకు చెందిన మానుకోట జిల్లా వాసి పుట్ట శంకరయ్యను కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా నియమించింది. ఈ కమిటీలు మొత్తం ఆరుగురు సభ్యులు దేశవ్యాప్తంగా పర్యటనలు చేసి ఆర్చరీ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన పుట్ట శంకరయ్య సార్ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు 1998 నుండి 2014 వరకు భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని ఆర్చరీఅభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్లో గిరిజన క్రీడ అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందించి వారి ఉన్నత స్థితికి దోహదపడ్డారు. అంతేకాక ఆర్చరీలో రాష్ట్ర స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఎంతో మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. అంతేగాక ఐటిడిఏ క్రీడల అధికారిగా పనిచేయడంతో పాటు రాష్ట్రస్థాయిలో నీ అన్ని ఐటీడీఏలకు కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. పుట్ట శంకరయ్యను ఆర్చరీ అభివృద్ధి కమిటీలో చేర్చుకోవడం పట్ల ఉమ్మడి జిల్లా ఆర్చరీ సంఘం అధ్యక్షులు సాదుల సారంగపాణి, డివైస్ సునీల్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణ ఫర్ బాబు, మానుకోట జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# సింగరేణి మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి...





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 14)మండలం కేంద్రంలోని ఖమ్మం గేట్ కారేపల్లి రోడ్లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి గ్రామం మండలంలోని అన్ని కులాలవారు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం కారేపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాలు,వివిధ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలను జరిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ కారేపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాటా ్లడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం భవిష్యత్ తరాలకు బాటలు వేసిందన్నారు. బాబా సాహెబ్ ఆశలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగుదామన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న సోషలిజం,సెక్యూలరీజం, సామాజిక న్యాయం లక్ష్యాలకు గండి కొట్టాలని బీజేపీ ప్రభుత్వ ఎత్తుగడను ఐక్యంగా ఎదురొ ్కందామన్నారు. పేరుపల్లిలో జరిగిన వేడుకలో అంబేద్కర్ విగ్రహానికి సముద్రాల వీరన్న పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకా ర్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామళ్ల సత్యం, ఆదెర్ల రాములు,సిహెచ్.వెంకటేశ్వర్లు, పీరయ్య,ఆదెర్ల రామారా వు, దామెళ్ల రామారావు,కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), మల్లెల నాగేశ్వరరావు,వాంకుడోత్ గోపాల్, డాక్టర్ పొలగాని శ్రీనివాస్ ,షంషుద్దీన్,బానోత్ వీరభద్రం, బోళ్ల రమేష్, సీపీఎం నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, తలారి దేవప్రకాశ్,సీఐటీయు నాయకులు ఎస్.నాగమణి, శనగ రాంబాబు, ఆరెల్లి శ్రీరాములు, కోటయ్య, రాయుడు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నం వీరేందర్, జడల వెంకటేశ్వర్లు, హన్మకొండ రమేష్, ఎస్‌కె.గౌసుద్దీన్, చందునాయక్, సోమందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## – అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 14 :**
ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పల్లెల్లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ మీడియా ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి అలా అభిషేకం చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ మీడియా జాతీయ రాష్ట్ర అధ్యక్షులు కటుకూరి రత్న తారక రాజన్న, తాటి మురళీకృష్ణ కూడా బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పాలోభిషేకాలు చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అందులో భాగంగా చెన్నూరు మాజీ ప్రజాప్రతినిధులు చెరసాని జమలయ్య జినుగు శ్రీనివాసరావు పప్పులో పుల్లారావు జినుగు నాగరాజు తాళ్ల రామకృష్ణ లింగాల తాళ్లూరు వెంకటాపురం చిన్న కోరుకొండి తెలుగవరం మర్లపాడు పెద్ద కోరుకొండి వెన్నవల్లి విశ్వనాధపురం తదితర గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తూ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వినుకొండ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ అని శ్రీనివాస్ తెలిపారు అలానే కాకుండా అంబేద్కర్ విది విధానం ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఒక స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని సమానత్వం సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం విద్య హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని అంబేద్కర్ జయంతిని జ్ఞాపకం చేసుకుంటూ మనమంతా సమానత్వాన్ని పాటించాలని ఇతం ల హక్కులను గౌరవించాలని భారత దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విను కొండ అన్నారు అందులో భాగంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ అంబేద్కర్కి భారత అత్యున్నత పుష్కరం భారత రత్న అవార్డు ఇచ్చి గొప్పగా కీర్తించారని అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్టించారని దేశవ్యాప్తంగా అంబేద్కర్ జ్ఞాపకార్థం కొరకు ఆయన సూచించిన పెరిగినప్పటి నుంచి చదువుకునే రాజ్యాంగాన్ని రచించేవరకు ఐదు ప్రదేశాలలో ఐదు స్మృతి వనాలు నిర్మించి జాతికి అంకితం చేశారని ఆయన ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్కి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చిన వ్యక్తిగా కీర్తించటం జరిగిందని వినుకొండ కొని ఆడారు అలానే కాకుండా చెన్నూరు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు చిరసాని జమలయ్య జినుగు శ్రీనివాసరావులు రత్న తారక రాజన్న మురళీకృష్ణ లు కూడా మాట్లాడుతూ భావిత రాలకు అంబేద్కర్ గొప్పతనాన్ని తెలియజేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ ప్రజాప్రతినిధులు చిరసాని జమలయ్య జినుగు శ్రీనివాసరావు పప్పుల పుల్లారావు జినుగు నాగరాజు తాళ్ల రామకృష్ణ చెన్నూరు అంబేద్కర్ లిటిల్ ఫ్లవర్ యూత్ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# (బొగ్గుట) ఇల్లందు నుండి డోర్నకల్‌కు ఆర్టీసీ సర్వీస్ నడపాలని వినతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 14) మండల ప్రజలకు ఉపయో గపడేలా ఇల్లందుడోర్నకల్ ఆర్టీసీ సర్వీస్‌ను నడపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి బీ.శివనాయక్ అధికారులను కోరారు. సోమవారం ఇల్లందు బస్ డీపో ఎస్‌టీఐ సంజురాణికి కలిసిన శివనాయక్ ఇల్లందు నుండి వయా కారేపల్లి, గేటుకారేపల్లి, మేకలతండా, దుబ్బతండా, కమలా పురం మీదిగా ఆర్టీసీ సర్వీస్ నడపాలని దీని ద్వారా ఆదాయంతో పాటు మండల వాసులకు రవాణాసౌకర్యం మెరుగవుతుందని వినతిలో కోరారు. దీనిపై ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు శివనాయక్ తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాల దిశగా మోదీ పాలన

**–అంబేద్కర్ కు 134వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన పొంగులేటి సుధాకర్ రెడ్డి.**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని తమిళనాడు సహాయ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం బిజెపి దళిత మోర్చా ఖమ్మం జిల్లా కార్యదర్శి నల్లగట్టు ఉపేందర్, తిరుమలాయపాలెం బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఇందూర్ మహేష్ అధ్యక్షతన బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాకరవాయి ముత్యాలమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాల స్పూర్తిగా ఈ దేశాన్ని ప్రధాని మోదీ మరింతగా ముందుకు తీసుకెళ్తున్నారని, ఆయన ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఈ దేశంలో అంబేద్కర్ లక్ష్యాలు, ఆకాంక్ష నెరవేరాలని, అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ గుండెల్లో నింపుకోవాలని అన్నారు. ఇక అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ అధ్యక్షతన నూతనంగా పార్టీలో చేరిన వారికి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్,అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి,మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీను,యువమోర్చా అధ్యక్షులు గంట్ల లక్ష్మారెడ్డి,భూక్య వెంకటేష్,కొలికపొంగు మల్సూర్,గుండా గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, గుండా బోయిన గంగరాజు,భానోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

## –వైరా ఏసీపీ ఎం ఏ రెహమాన్

**వైరాసూర్యమేజర్ న్యూస్:–**
జటపీట రవి అనే వ్యక్తి వద్ద ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తున్న మల్లుపల్లి గ్రామానికి చెందిన వివాహితుడైన ఓరుసు నరసింహారావు 30 సం,, అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను మాయ మాటలతో ఏప్రియల్ 8 న కిడ్నాప్ చేశారని బాలిక తల్లిదండ్రులు ఏప్రియల్ 10న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. అప్పటికే సెలవు పై వెళ్లిన కొణిజర్ల ఎస్సై ఈరోజు తిరిగి విధులకు హజరైయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈరోజు బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు వచ్చి బాలిక కిడ్నాప్ కేసులో రామనరసయ్య నగర్ కు చెందిన జటపీట రవి ప్రోద్బలంతోనే తన మోటార్ సైకిల్ ఇచ్చి కిడ్నాప్ కు సహకారింవారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కొణిజర్ల ఎస్సై జటపీట రవి కి ఫోన్ చేసి మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ కు రావాలని సూచించారు. కిడ్నాప్ కేసుతో నాకు సంబంధం లేదని జటపీట రవి ఫోన్ కాల్ కాట్



చేశాడని తెలిపారు. ఓ మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ రావాలని సూచించిన కొణిజర్ల ఎస్సై పై వేధిస్తున్నారంటూ.. అసత్య ఆరోపణలు చేస్తూ.... పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా వీడియో పోస్ట్ చేసి పోలీసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేయడం సరికాదని అన్నారు. కిడ్నాప్ కేసును త్వరలోనే చేధించడం జరుగుతుందని, ఈ కేసులో ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకారించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర..

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం, మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ..జై బాపు , జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పెళ్ళిపాడు గ్రామం నుండి మీనవోలు వరకు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏఐసీసీ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు .సందర్భంగా వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు . మతవాదుల నుండి దేశాన్ని కాపాడుకోవాలని పరిస్థితి ఉన్నదని అన్నారు. మాజీ గ్రామ సర్పంచ్ రాజేశ్వరి మాజీ ఎంపీటీసీ కిషోర్ బాబు... ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, పిసిసి సభ్యులు శీలం. ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు షేక్ ఇస్మాయిల్,మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపరెడ్డి. నాగిరెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి, జి. బాబురావు,వేమిరెడ్డి అనురాధ, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షుడు శీలం.అక్కిరెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు.షేక్ జానీ భాష , మండల నాయకులు పిల్లి బోస్, పాండురంగారావు, బాణావతి శ్రీనివాసరావు , యువజన నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, నంద్రు జనార్ధన్,సామినేని హనుమంతరావు, యన్నం సత్యనారాయణ రెడ్డి, ఎర్రమల వెంకటరెడ్డి ,శీలం వెంకటరామిరెడ్డి , నన్నపనేని రామారావు , పసుపులేటి వెంకటనారాయణ ,కర్నాటి సుధాకర్ రెడ్డి, జంగా శేశిరెడ్డి, కేసు మల్లికార్జున్, బొక్కా భాస్కరరావు పాల్గొన్నారు.

## అంబేద్కర్ & బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా లు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి సండ్ర వెంకట వీరయ్య

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....



కూసుమంచి మండలం లోని రాజుపేట గ్రామం నందు సోమవారం నాడు జై భీమ్ బహుజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజుపేట గ్రామం నందు డా " బాబాసాహెబ్ అంబేద్కర్%డ% బాబు జగ్జీవన్ రావు విగ్రహలను పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సంయుక్తంగా విగ్రహాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారిలి పూలదండ వేసి నివాళులర్పించారు.అనంతరం మాజీ శాసనసభ్యులు ఇరువురు మాట్లాడుతూ సమ సమాజ స్వప్నికుడు దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న 'బాబా సాహెబ్ కృషి మరువలేనిది అని కొనియాడారు. సిద్ధాంతం అమలు చేయడానికి బాబు జగ్జీవన్ రామ్ కురిచేసాడని ఇంకా భారతదేశంలో జగ్జీవన్ రామ్ అనేక పదవులు అలంకరించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశాడని నేడు ఆహారం నిలవలు ఏర్పాటు చేసుకోవడానికి ఎఫ్సిఐ గోడౌన్స్ బాబు జగ్జీవన్ రావ్ కృషి ఏ నని గుర్తు చేశారు. ఆ మహానుభావుల ఆశయాలు అడుగుజాడల్లో యువతీ యువకులు ప్రయాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజుపేట గ్రామ జై భీమ్ సంఘం నాయకులు కిన్నెర ఉపేందర్ , సబ్బు జానకి రామయ్య, సండ్ర నాగేందర్ కుమార్, ఉప్పల సురేష్, చింత శ్రీనివాస్ ,మండల ప్రసాద్, సబ్బు వెంకటేశ్వర్లు ,పాల్గొన్నారు ఇంకా పాలే నియోజకవర్గ, కూసుమంచి బిఆర్ఎస్ మండల పార్టీ, అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు గ్రామ అధ్యక్షులు స్థానికులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

**- ఆర్డీవో రాజేంద్ర గౌడ్**

**- దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**

**-పారిశుధ్య కార్మికులను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు**







కల్లూరు, ఏప్రిల్ 14( సూర్య న్యూస్ )

పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని, చిన్నతనంలో తాను అనుభవించిన అంటరానితనాన్ని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరికి విద్య గొప్పతనాన్ని అంబేద్కర్ తెలిపారని, సమాజంలో పురుషులతో పాటు మహిళలు కూడా సమాన హక్కులు కల్పించేలా కృషి చేశారని, ముఖ్యంగా ఓటు హక్కు దళితులు పొందటంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించాడని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై భీమ్ జై బాబు జై సన్విధానం ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఉబ్బన రాంబాబు, యాస శ్రీకాంత్ ,బొల్లం ఉపేంద్ర గౌడ్, జంగం నరసింహారావు, గుమ్మడిదల ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతోమేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం లో పనిచేసే పారిశుధ్య కార్మికులను, విద్యుత్ శాఖ సిబ్బంది ని సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమానికి ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవో నంది శెట్టి నాగేశ్వరరావు పాల్గొని పరిశుద్ధ కార్మికులను ,విద్యుత్ సిబ్బందిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని,ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ రూపకర్త, ఈ శతాబ్దపు మహామేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు .ఎంపీడీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల బతుకులు మార్చిన మహోన్నతుడని, రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా అన్ని వర్గాల వారికి భరోసా కలిపించిన మహనీయుడు కొనియాడారు.మార్కెట్ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ డాక్టర్ బీర్ అంబేద్కర్ ఒక్క వెనకబడిన తరగతి వారికే కాదు యావత్ దేశానికీ దిశా నిర్దేశకులుగా ఉన్నారని అయన రాసిన రాజ్యాంగం వల్లనే మహిళా హక్కులు సాదికరామౌతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ కమిటీ, మానవ హక్కులు సంఘం,దళిత నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు,రిటైర్డ్ ఆర్ సి ఓ మేకతొట్టి పుల్లయ్య,బొక్కా వెంకటేశ్వర్లు,సంగెపు రామకృష్ణ,ఆదూరి కిరణ్,ు ంగల వెంకటేశ్వర్లు,నల్లగట్ల కోటేశ్వరరావు,ఖమ్మంపాటి బాబూరావు ,ఖమ్మంపాటి వీరస్వామి, కెవి,భాస్కర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్ రావు,మండలం కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు, బాగం ప్రభాకర్ చౌదరి, పాపబత్తిని నగేష్, దామల రాజు, భైర్ల కాంతారావు,అల్లకుంట నరసింహారావు, లింగన బోయిన పుల్లారావు, పెద్దబోయిన నరసింహారావు, తోట సుబ్బారావు ,తమ్మిశెట్టి దుర్గారావు,పుల్లారావు, మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి, ఎస్టీ, బీసీ,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డివిజన్లలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్,అభియాన్ రాజ్యాంగ వరిరక్షణ పాద యాత్ర

ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):




ఖమ్మం నియోజకవర్గంలోని ఖమ్మం నగర 28,29 డివిజన్ల లో గజ్జల లక్ష్మీ వెంకన్న కొప్పేర సరిత ఉపేందర్ ల ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని ఈ దేశానికి మహాత్మా గాంధీ ,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, అలాగే కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సమరయోధుల పోరాట కృషిని,త్యాగాన్ని, ప్రతి బూత్ లోని ప్రతి గడపకు చేర వేస్తూ, ఇప్పటి యువతరానికి రాజ్యాంగ పరిరక్షణ పై వివరిస్తూ, ఈనాడు బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వారు రాజ్యాంగ సూత్రులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న తీరును ప్రజలకు వివరించారు, అదే విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత త్వరిత గతిన కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలును అసెంబ్లీలో తీర్మానించడం, తదుపరి పార్లమెంట్ కు పంపి, దేశానికి రోల్ మోడల్ గా మారిందని, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని గా చూడాలని అందుకు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు, అదే విధంగా యాత్ర లో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.


ఈ కార్యక్రమంలో వీరితో పాటు 3 వ టౌన్ ఇంచార్జి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, కలిమెల భద్రం,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇండస్ హాస్పిటల్ అధినేత డాక్టర్ రమేష్ రెడ్డికి సన్మానం

### -సన్మానించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల

ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం పట్టణంలో ఇండస్ హాస్పిటల్ డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి ప్రారంభించి మూడు వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆస్పత్రి అధినేత డాక్టర్ రమేష్ రెడ్డిని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఇండస్ హాస్పిటల్ లో మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత అల్లంపాటి రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం పరిసర ప్రాంత ప్రజల ఆదరాభిమానాలతో దిగ్విజయంగా ఆస్పత్రి ప్రారంభించి మూడు వసంతాలు పూర్తి చేసుకున్నామని ఇకముందు కూడా ప్రజల ఆదరాభిమానాలు అలాగే అందించాలని కోరారు. ఇండస్ ఆసుపత్రిలో ట్రామా ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తమ ఆసుపత్రిలో



అన్ని రకాల వైద్య సేవలకు నిపుణులైన వైద్య బృందంచే తక్కువ ధరలో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. డాక్టర్ రమేష్ రెడ్డిని సన్మానించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల మాట్లాడుతూ ఆస్పత్రి స్థాపించిన నాటి నుండి పేద బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చులో వైద్య సేవలు అందిస్తున్న ఇండస్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

ఖమ్మం (సూర్య బ్యూరో):

రాష్ట్ర ప్రజలందరికీ Dr భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం పార్లమెంట్ పరిధి ఖమ్మం నగరంలో ఈరోజు బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు మరియు కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మరియు జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లత కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ మన రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాము అన్నారు. సమాజంలో సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, మరియు విద్యా ప్రాముఖ్యతను నొక్కి చెప్పిన ఆయన త్యాగాలు, తత్వాలు ప్రతి భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. డా. అంబేద్కర్ గారు చూపిన మార్గంలో నడుచుకుంటూ, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడానికి అందరం కట్టుబడి ఉండాలి. ఈ రోజు మనం కేవలం ఆయన జీవితాన్ని



జ్ఞాపకం చేసుకోవడం కాదు, ఆయన కలల భారతాన్ని నిర్మించడానికి నడుం బిగించు కోవాలి. అంబేద్కర్ జయంతి రోజున మనం అందరం సమానత్వం, సహనశీలత మరియు ఐక్యతకు పునఃఘర్షణ చేయాలన్నారు. అంబేద్కర్ గారు ఏదైతే ఈ దేశ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి నిమ్మజాతుల అభివృద్ధి కొరకు అనేక అంశాలను రాజ్యంగంలో పొందుపరిస్తే రాజకీయ పార్టీలు వాళ్ల ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు వాటిని తుంగలో త్రొక్కి అనేక అక్రమాలకు పాల్పడ్డారు. కానీ గతంలో వాజ్ పాయ్ మరియు నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పనిచేశాయి చేస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మంద సరస్వతి, విజయ రెడ్డి, రుద్ర ప్రదీప్, పిల్లలమర్రి వెంకట్, అచటి కోటేశ్వర రావు, కందుల శ్రీ కృష్ణ, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలి - మాజీ ఎంపీ నామ

### - లక్ష్మీ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం (సూర్య బ్యూరో):



బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మానవతా దృక్పథానికి చిరునామాగా నిలిచే ఘటన ఇది. దశాబ్దకాలం క్రితం స్వర్గీయ చిత్తారి శ్రీ హరి అమ్మాయి అఖిల భవిష్యత్తు కోసం మాజీ ఎంపీ నామ చేసిన సహాయం నేడు ఒక గొప్ప విజయానికీ మార్గం వేసింది. అప్పట్లో ఆ అమ్మాయిని డాక్టర్ చదివించాలన్న వారి నాన్న శ్రీహరి కోరిక, ఆయన కాలం చేసిన తర్వాత ఆయన కలను నెరవేర్చేందుకు ఆ అమ్మాయి చదువు ఖర్చులను నామ భరించారు. ఆమె బిడిఎస్ పూర్తిచేసే వరకు అండగా నిలిచారు. ఈ రోజు ఆమె ఒక డెంటల్ డాక్టర్‌గా, తన సొంతంగా తన భర్త డాక్టర్ రవి శంకర్ తో కలిసి ఖమ్మం కార్పొరేషన్ ఆదిత్య థియేటర్ రోడ్ లో లక్ష్మీ డెంటల్ కేర్ దంత వైద్యశాల స్థాపించగా, ఆ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తో కలిసి సోమవారం నాడు హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు. హాస్పిటల్ నిర్వాహకులు నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలని నామ సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా గౌరవ అతిథి గోసుల వీరాస్వామి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ, కార్పొరేటర్లు దాదే అమృత, పల్లా రోజ్ లీనా, ఎస్.కె మక్బుల్ హాజరైనారు. డాక్టర్ అఖిల మాతృమూర్తి ఇందుమతి తన భర్త ఆశయాలకు అనుగుణంగా వారి అమ్మాయి చదువుకు సహకరించిన మాజీ ఎంపీ నామ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన యువతకు స్ఫూర్తిదాయకం. నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి ఎంతో మంది నిరుపేద పిల్లలకు నామ సహాయం ఒక దిక్సూచి. విద్య ద్వారా మార్పు సాధ్యమవుతుందన్న నామ నమ్మకానికి ఇది ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మోరంపూడి ప్రసాదరావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, వీరాస్వామి, మాధవి, అప్పారావు, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# బడుగు బలహీన వర్గాల ఆశా కిరణంకు నివాళులర్పించిన విలేకరులు....

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....



ప్రపంచం గర్వించదగిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కూసుమంచి ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కూసుమంచిలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జర్నలిస్టులు అందరితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా దేశ విదేశాలలో ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. అనేక సామాజిక రుగ్మతలు, అంటరానితనం, విలేయతాండవం చేస్తున్న రోజుల్లో విద్య అనే ఆయుధం ద్వారా దానిని జయించి భారత రాజ్యాంగం రచన ద్వారా దేశానికి స్వేచ్ఛా సమానత్వం, అందించిన మహోన్నత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పెంద్ర అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, కోశాధికారి గరిణె. నాగేశ్వరరావు, కార్యదర్శులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రాంబ్రహ్మం, సహాయ కార్యదర్శి ఇరుగు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాసరావు, పోశం నాగార్జున, కమిటీ సభ్యులు మాతంగి భార్గవ్, వేముల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



టేకులపల్లి గ్రామంలో విషాదం నెల కొంది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి రెండు వారాలుగా మృత్యువుతో పోరాడి సోమవారం మృతి చెందాడు. గత నెల 31వ తేదీన పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. వియ్యం బంజర వైపు టీవీఎస్ ఎక్సెల్ పై టేకులపల్లి గ్రామానికి చెందిన దండే బక్కయ్య (48) ఐచర్ వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు. రెండు వారాలు మృత్యువుతో పోరాడిన బాధితుడు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమార్తెకు వివాహం అయింది. కుటుంబ పెద్దదిక్కుని కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి

### -: ఓబీసీ రాష్ట వైస్ చైర్మన్ హారిక నాయుడు

ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 14



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో, ఖమ్మం ఎంపి రఘురామ్ రెడ్డి క్యాంపు ,మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయాల్లో, జడ్పీ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఓబీసీ రాష్ట వైస్ చైర్మన్ హారిక నాయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హారిక నాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణ కమిటీ సభ్యులు, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగబద్ధంగా ప్రజలకు నిస్వార్థమైన, జవాబుదారితనముతో కూడిన సేవలు అందించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆమె పేర్కొన్నారు.

# అంబేద్కర్‌కు నామ, సండ్ర, కందాళ నివాళులు

## –అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం,–అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పదేళ్ల  పాలన అందించారు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత రాజ్యంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నాడు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం లో అలానే జడ్పీ సెంటర్ నందు మరియు నాయుడు



పేట లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో  మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, కొండబాల కోటేశ్వరరావులతో కలిసి నామ పాల్గొన్నారు.  ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కొత్తగా నిర్మించిన సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం తో పాటుగా 125 అడుగులతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో కేసీఆర్ నిజం చేసి చూపించారని అంబేద్కర్ స్ఫూర్తి తో  రైతులకు రైతుబంధు సహా దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా దళితబంధు వంటి పలు విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత  వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు దేశంలో మరెక్కడాలేని విధంగా అత్యధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దళిత బహుజన బిడ్డలకు ఉచిత విద్యను అందించి వారిని విద్యాధికులను చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యా ఉపాధి రంగంలో ముందంజలో ఉండేటట్లు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్ సభలో మాట్లాడడం జరిగిందన్నారు.  ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పారావు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, బంక మల్లయ్య, కోటి అనంత రాములు,  మొరం పాపారావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్ నాయక్, మద్దెల విజయ్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, నెమలికొండ వంశీ , నాయకులు మేకల ఉదయ్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కృష్ణ రావు, జమీల్, షారుక్, పేరం వెంకటేశ్వర్లు, ఎస్.కే పాషా, అక్కినేపల్లి వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్, నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, గడ్డి కొప్పుల నాగరాజు, చుంచు నారాయణ, బానోత్ వీరన్న మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి రక్షణలో వనజీవి రామయ్య పాత్ర చిరస్మరణీయం - మాజీ ఎంపీ నామ

## –వనజీవి రామయ్య కుటుంబానికి నామ పరామర్శ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య గత శనివారం పరమపదించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సోమవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వనజీవి స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి వారి భార్య జానమ్మ, కుటుంబ సభ్యులను నామ పరామర్శించి ధైర్యం గా ఉండాలని ఓదార్చారు. రామయ్య గారి సేవలు అపూర్వమైనవని, ప్రకృతి రక్షణలో ఆయన పాత్ర చిరస్మరణీయమని నామ గారు పేర్కొన్నారు.  వనజీవి గారి ఆశయాలను కొనసాగించేలా ప్రభుత్వం, సమాజం కలసి ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. రామయ్య గారి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. నామ వెంట స్థానిక నాయకులు, సన్నిహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వనజీవి రామయ్య గారి సేవలు స్మరించుకున్నారు.



**పలు కుటుంబాలకు నామ, సండ్ర పరామర్శ**

ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ హిల్స్ వాస్తవ్యులు సాయి వీడియోస్ అధినేత పాటిబండ్ల ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడినారు. ఇట్టి విషయం తెలిసిన నామ వారి స్వగృహానికి వెళ్లి ప్రసాద్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రసాద్ ను పరామర్శించిన వారిలో శ్రీరామ్ హిల్స్ ప్రెసిడెంట్ మనోహర్, కార్యదర్శి రాజేష్, సుజాత రెడ్డి, నంజాల పుల్లయ్య, అప్పారావు, అడపా రామనరసయ్య, వెంకటేశ్వర రావు, తూము ప్రసాద్ ఉన్నారు. ఆ తర్వాత  ఇటీవల మృతి చెందిన ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు యర్రా శ్రీకాంత్ స్వగృహానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి  వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా  శ్రీకాంత్ చిత్ర పటానికి పూలు వేసి నామ నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ మంచి మృతి పట్ల  వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్ గ్రామం లో గొడవర్తి గౌరమ్మ పెద్ద కర్మ కు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, నామ సోదరుడు నామ కృష్ణయ్య తో కలిసి హాజరై గౌరమ్మ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా భర్త గొడవర్తి రామారావు, కుమారులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు ల తో పాటుగా కుటుంబ సభ్యులను పరామర్శించి గౌరమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గొడవర్తి రామారావును  ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.  ఈ కార్యక్రమాల్లో తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండవల్లి వరప్రసాద్, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, మొండితోక జైకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, వేముల వీరయ్య, ఇంటూరి శేఖర్, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, బాణాల వెంకటేశ్వర్లు, బాలకృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, యర్రా రమేష్, రంజిత్, వజనపల్లి శ్రీనివాస్, పద్మనాభల వెంకన్న, కొడగంటి ఆంజనేయులు, కోలేటి నవీన్, సీతయ్య, సొసైటీ ఛైర్మన్ జర్పూ ల లక్ష్మణ్, శీలం రవి, మేకల ఉదయ్, అకినేపల్లి వెంకన్న, సీతయ్య, పల్లెగూడెం పార్టీ గ్రామ అధ్యక్షుడు జడపుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు దండగల యల్లయ్య,  రెడ్డిపల్లి గ్రామ నాయకులు పల్లపు లక్ష్మయ్య, ఆలకుంట వెంకటేష్, పల్లపు రాము, పల్లపు య, ఎత్తరి రమణయ్య, వల్లపు రాము, దుంప బాబు,చెరుకుపల్లి నవీన్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఆదివారం నాటి అకాల వర్షానికి గాను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యం ను పరిశీలించి వెంటనే  తరలించవలసినదిగా కలెక్టర్ (పౌ.స) ఖమ్మం  ఆదేశాల ప్రకారం సోమవారం జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ వారి బృందం తల్లాడ మండలంలోని తల్లాడ, గొల్లగూడెం, కిష్టాపురం, మల్సూరు తండా, రంగంబంజర్, కల్లూరు లోని చిన్న కోరుకోండి, లక్ష్మీపురం, పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రాలను సందర్శించి సెంటర్ ఇంచార్జి లతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని వెంటనే మిల్లర్స్ తో మాట్లాడి సమస్యలు పరిష్కరించడం జరిగింది.

# పద్మశ్రీ వనజీవి రామయ్య గారికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మొక్కల ప్రేమికుడు పద్మశ్రీ వనజీవి రామయ్యకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్  రెడ్డిపల్లి గ్రామం నందు వారి ఇంటికి వెళ్ళి రామయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.రామయ్య గారు ప్రకృతి ప్రేమికుడుగా కోటి మొక్కలు నాటి ఎందరికో ఆదర్శంగా నిలిచారని అందరికి ఆక్సీజన్ అందించే మొక్కలను నాటి ఆయనే మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి అజయ్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**





సోమవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ క ుమార్ ఖమ్మం జడ్పీ సెంటర్ నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు  అర్పించారు.రఘునాథపాలెం మండలం మంచ ుకొండ గ్రామం నందు అంబేద్కర్ జయంతి సందం్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. గణేశ్వరం గ్రామం నందు సాయికుమార్ భద్ర వివాహ రిసెప్షన్ కు హాజరై వదువరులను ఆశీర్వదించారు.శ్రీనివాస నగర్ నందు గోగుల వెంకటేశ్వర్లు కుమారుడు వీరబాబు  ఆకాంక్ష వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు.రెడ్డిపల్లి గ్రామం నందు ఇటీవల మరణించిన పద్మశ్రీ వనజీవి రామయ్య కి వారి ఇంటివద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు.ప్రముఖ వ్యాపారవేత్త గుడవర్తి రామారావు సతీమణి గౌరమ్మ  ఇటీవల మరణించగా ఈరోజు దశదిన కర్మకు హాజరై వారి చిత్రప ٗటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఇటీవల మరణించిన రుద్రగాని శంకర్ దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.శ్రీనివాస్ నగర్ పల్లి ఉపేందర్ తల్లి సుగుణమ్మ  ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మండల అధ్యక్షుడు వీరునాయక్,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు,దండా  జ్యోతిరెడ్డి,తోట రామారావు, మోతారపు సుధాకర్,పల్లా రోజ్ లీనా,దాదే అమృత,రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, తోట వీరభద్రం,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, మాజీ ఎంపిపి గుత్తా రవి,మాజీ సర్పంచ్ ప్రదీప్,వెంకటేశ్వర్లు,మెంటం రామారావు,మాజీ ఆత్మ చైర్మన్ లక్షణ్ నాయక్,నాయకులు మందా సంజీవరావు,బుర్రి వినయ్, పాలడుగు పాపారావు,అమరగాని వెంకన్న,పోట్ల శ్రీకాంత్,పల్లా రాజశేఖర్,గొల్లపుడి రాంప్రసాద్,షకీనా,నిరోషా,ఖ  యుమ్,తోసిఫ్ యాస రామారావు,ముజాహిద్,మాటేటి కిరణ్,ఆరెంపుల వీరభద్రం, భూక్యా అశోక్,మున్నా,విజయ్,దయాకర్,యెచ్చు ప్రసాద్,నారుమళ్ళ వెంకన్న, దుర్గారావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.